క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption

హైదరాబాద్
2-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 42

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# నేరగాళ్ల అంతు చూస్తాం

- పోలీసు శాఖలో సిబ్బందితో ప్రత్యేక విభాగం
- రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన ట్రాఫిక్ నిబంధనలు
- టెక్నాలజీ చాలదు... పోలీసులు లెగ్ వర్క్ చేయాలి
- ఫోన ట్యాపింగ్ కేసులో త్వరలో అదనపు చార్జిషీటు
- త్వరలో 5 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ: సీవీ ఆనంద్
- నూతన డీజీపీగా బాధ్యతల స్వీకారం



2,3లో

# పదవీ విరమణ వెంటనే కొలువు!

- డిజిపిగా రిటైర్ అయిన శివధర్ రెడ్డికి సలహాదారు పదవి
- లక్షల్లో వేతనం, కార్యాలయంతో పాటు ప్రత్యేక సిబ్బంది
- తెలంగాణ ప్రభుత్వ తీరుపై విమర్శలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక కష్టాల్లో ఉందని తరచూ వినిపిస్తుంది మాట. కానీ ఇష్టారాజ్యంగా నియామకాల ప్రక్రియ జరుపుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా గురువారం రిటైర్



# ఫిట్‌మెంట్‌తో ఐదు డీఏలు



## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు హామీ

- పీఆర్సీ ఫిట్‌మెంట్‌పై త్వరలోనే నిర్ణయం
- రూ.6 వేల కోట్ల పెన్షనర్ల బకాయిలు చెల్లిస్తాం
- జూన్ 2 నుంచి హెల్త్ కార్డులు జారీ చేస్తాం
- నిరాహార దీక్షలను విరమించుకోవాలి
- ఉద్యోగ సంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్రంలోని ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించడంతో ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించింది. రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఫిట్‌మెంట్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ఫిట్‌మెంట్‌లో విలీనం చేసి చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం ప్రజాభవన్ లో ఉద్యోగ సంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. పీఆర్సీ ఫిట్‌మెంట్, డీఏల విడుదల సహా 63 అంశాలను పరిష్కరించాలని

మిగతా 2,3లో

# దీదీకి ఓటమి భయం!



పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ఓటమి ఖాయమా? అందుకే ఆమె కుంటి సాకులు వెతుక్కుంటున్నారా? ఈవీఎంల తారుమారు ఆరోపణలు అందులో భాగమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్లో హోరాహోరీ పోరు సాగింది. బిజెపి వర్సెస్ తృణమూల్ కాంగ్రెస్ అన్నట్టు పరిస్థితి మారింది. చివరకు సర్వే సంస్థలు సైతం బెంగాల్ ఫలితం విషయంలో చేతులెత్తే సాయి. ఓటర్ల నాడి ఎవరికి అంతుపట్టడం లేదని కొన్ని సంస్థలు తేల్చి చెప్పాయి. అయితే మెజారిటీ సంస్థలు బిజెపికి పట్టం కట్టాయి.

మిగతా 2,3లో

## ఎగ్జిట్ పోల్స్ బిజెపి వైపు

- మమతా బెనర్జీ నోట ఈవీఎంల మాట
- ఆకస్మికంగా స్ట్రాంగ్ రూముల సందర్శన
- తేడా కొడుతోంది అంటున్న కమలం పార్టీ

**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్ :** వ్యతిరేక ఓటు ఏకీకృతం.. పశ్చిమ బెంగాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని భారతీయ జనతా పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. ఈ క్రమంలో అక్కడ మమతా బెనర్జీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేక ఓటును ఏకీకృతం చేయడంలో బిజెపి సక్సెస్ అయ్యింది. అన్ని చోట్ల మార్పు స్పష్టంగా కనిపించింది. కోల్కత్తా నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో బిజెపికి అనుకూల వాతావరణం ఏర్పడింది.

మిగతా 2లో

# జనంపై 'ఎన్నికల బిల్లు'

వాణిజ్య ఎల్పీజీ ధర పెంపుపై రాహుల్ గాంధీ విమర్శలు



మిగతా 2,3లో

## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరిట పార్టీ స్థాపించిన కవిత
- పేరు మార్పుతో టీఆర్ఎస్ కు ఈసీ ఆమోదం
- 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొననున్న కవిత
- హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం





# వైసీపీకి కొడాలి నాని గుడ్ బై!

- బిజెపిలో చేరికకు సన్నాహాలు
- ఉత్తరాది నేతల ద్వారా ప్రయత్నాలు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైఎస్సార్సీపీ మాజీ మంత్రి కొడాలి నాని బిజెపిలో చేరుతారా? ఆ ప్రయత్నాల్లో ఉన్నారా? ఉత్తరాది నేతల ద్వారా తన ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో కొడాలి నాని పెద్దగా కనిపించడం లేదు. అదే సమయంలో మహారాష్ట్రకు చెందిన ఓ బిజెపి ఎమ్మెల్యే తో ఆయన బయట తరచూ కనిపిస్తున్నారు.

మిగతా 2లో



# కోమటిరెడ్డి బ్రదర్స్‌లో ఒకరికే!

- మంత్రి పదవిపై తేల్చేసిన కాంగ్రెస్ హై కమాండ్
- వెంకటరెడ్డిని కొనసాగిస్తే రాజగోపాల్ రెడ్డికి నో ఛాన్స్
- లేకుంటే మాత్రం అన్న ఔట్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పై సీఎం రేవంత్ రెడ్డి సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఓ ముగ్గురు మంత్రులపై వేటు తప్పదన్న ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండగా.. కొత్తగా మంత్రివర్గంలోకి నలుగురు వస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధానంగా మునుగోడు

మిగతా 3లో

# పొంగులేటి సంస్థకే పనులన్నీ..!

## తాజాగా గ్రేటర్ మురుగు శుద్ధి ప్రాజెక్టు టెండర్

- లీడ్ పార్ట్నర్ బివిఎస్ఆర్
- పనులు మాత్రం రాఘవ కన్స్ట్రక్షన్స్ కు..
- రాజకీయంగా విమర్శలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాట్ టాపిక్ అవుతున్నారు. తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందిస్తామని.. అవినీతికి తావు లేకుండా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతూ

మిగతా 3లో



# అతివేగం.. 6 ప్రాణాలు బలి

- ఔటర్ రింగు రోడ్డుపై లారీని వెనుక నుంచి ఢీకొన్న కారు
- ఔటర్‌పై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు
- ఆరుగురి దుర్మరణం.. ఓ మహిళకు తీవ్ర గాయాలు
- శంషాబాద్‌లో ఘటన... మృతులు సిరిసిల్లవాసులు

శంషాబాద్ రూరల్/ సిరిసిల్ల: దైవ దర్శనానికి వెళ్లి.. తిరుగు ప్రయాణంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.



మిగతా 2లో




# పొంగులేటి సంస్థకే పనులన్నీ..!

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నారు. కానీ ఇప్పుడు తెలంగాణలోని దాదాపు కాంట్రాక్టు పనులన్నింటినీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్స్ కు అప్పగించడం విమర్శలకు తావిస్తోంది. గత కొద్ది రోజులుగా ఆ సంస్థ పై అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. అయినా సరే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం వెనుకేసుకొస్తున్నారన్న విమర్శ ఉంది. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ మురుగు శుద్ధి ప్లాంట్ నిర్మాణ బాధ్యతలను అదే సంస్థకు అప్పగించడం పొలిటికల్ గా సంచలనంగా మారింది.

**రూ.1906 కోట్లతో ప్రాజెక్ట్..**

గ్రేటర్ హైదరాబాదులో పారిశుద్ధ్యం నిర్వహణకు గాను మురుగు శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. ఇందుకుగాను రూ.1906 కోట్లు మంజూరు చేసింది. అయితే ఈ టెండర్ను దక్కించుకుంది రాఘవ కన్స్ట్రక్షన్స్. వాస్తవానికి టెక్నికల్ బిడ్ వేసినప్పుడు నిబంధనలు పక్కాగా పరిశీలించాలి. అన్ని రకాల నిబంధనలు ఉంటేనే సదరు కాంట్రాక్టు సంస్థకు పనులు అప్పగించాలి. అయితే నిబంధనల ప్రకారం తమ సంస్థ టెండర్ దాఖలు చేయడం సరికాదని భావించి.. లీడ్ పార్ట్నర్ గా బి వి ఎస్ ఆర్ కంపెనీ వద్ద చేరింది రాఘవ కన్స్ట్రక్షన్స్. అయితే



బివిఎస్ఆర్ సంస్థకు దక్కిన టెండర్ రాఘవ కన్స్ట్రక్షన్స్ కు మార్చారు అన్నది ప్రధాన ఆరోపణ. ఎందుకు గాను నిబంధనలను మార్చి రాఘవ కన్స్ట్రక్షన్స్ వాటాను 23 నుంచి 51 శాతానికి పెంచారన్నది ప్రధాన ఆరోపణ.

**గులాబీ పార్టీ టార్గెట్..**

ఇప్పటికే గులాబీ పార్టీ రాఘవ కన్స్ట్రక్షన్స్ పై అనేక రకాల ఆరోపణలు చేసింది. ప్రధానంగా గనుల లీజు విషయంలో ఇప్పటికే అనేక రకాల ఆరోపణలు చేయగలిగింది. నేరుగా అసెంబ్లీలోనే రాఘవ కనస్ట్రక్షన్స్ పై మాట్లాడారు హరీష్ రావు. దీంతో తెలంగాణలో గనుల లీజు వ్యవహారం వెలుగులోకి వచ్చి ఢిల్లీ వరకు పాకింది. అయినా సరే రాఘవ కన్స్ట్రక్షన్స్పై వచ్చిన ఆరోపణల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగానే స్పందించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. మంత్రి పొంగిలేటిని కాపాడేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. అయితే ఈ ఆరోపణలు పతాక స్థాయికి చేరిన రేవంత్ సర్కార్ పెద్దగా పట్టించుకోలేదని అనిపిస్తోంది. ఎందుకంటే దాదాపు రెండు వేల కోట్ల రూపాయలతో చేపడుతున్న మురుగు శుద్ధి ప్రాజెక్టు విషయంలో సైతం.. రాఘవ కన్స్ట్రక్షన్స్ కు ఫేవర్ చేశారన్నది ఇప్పుడు వస్తున్న ఆరోపణ.

**తెలంగాణ వ్యాప్తంగా..**

రాఘవ కన్స్ట్రక్షన్స్ విషయంలో అనేక రకాల ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గృహ నిర్మాణం కాంట్రాక్టు బాధ్యతలను ఆ సంస్థకు అప్పగించారు. ఉత్తర తెలంగాణలో సాగునీటి కాలువల నిర్మాణం కూడా ఆ సంస్థ టెండర్లు దక్కించుకుంది. అయితే మంత్రి కాకమునుపే రాఘవ కనస్ట్రక్షన్స్ ఉందని.. నిబంధనల మేరకు మాత్రమే కేటాయింపులు చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిత్యం నానుతూనే ఉన్నారు.

# జనంపై 'ఎన్నికల బిల్లు'

## వాణిజ్య ఎల్పీజీ ధర పెంపుపై రాహుల్ గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ: వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ల ధర పెంపుపట్ల కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అధికార పార్టీకి ఎన్నికల సమయంలో మాత్రమే సామాన్య ప్రజలు గుర్తుకు వస్తారని, ఆ తర్వాత వారి మానాన వారిని వదిలేస్తారని మండిపడింది. వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధర పెంపు ఒక 'ఎన్నికల బిల్లు'అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ అన్నారు. తరువాతి బాదుడు పెట్రోల్, డీజిల్పై ఉంటుందన్నారు. ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణం వేడి తగులుతుందని తాను ముందే హెచ్చరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 'ఈ రోజు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధర రూ.993 పెరిగింది. అతిపెద్ద పెంపు ఇదే. ఇది ఒక ఎన్నికల బిల్లు. కేవలం మూడు నెలల్లో రూ.1,380 పెరిగింది, ఇది 81% పెరుగుదల. టీ స్టాళ్లు, ధాబాలు, హోటళ్లు, బేకరీలు, స్వీట్ షాపులు, రెస్టారెంట్లు ప్రతి వంటగదిపై భారం పెరిగింది. ఇది అనివార్యంగా సాధారణ ప్రజలపై ప్రభావం చూపుతుంది'అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ధరలు పెంచబోమని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తామని ప్రకటించిన ప్రధాని మోదీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోయారని ఎద్దేవా చేశారు. వాణిజ్య సిలిండర్లపై దాదాపు రూ.1000 భారీ పెంపు, జీవనాధారం కోసం చిన్న భోజనశాలలపై ఆధారపడే కోట్లాది మంది భారతీయులను ప్రభావితం చేస్తుందని, కోట్లాది మంది ఈ పెంపు భారాన్ని మోయవలసి వస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోందన్నారు. ఏప్రిల్ 29న అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ ముందే హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉండటాన్ని ప్రభుత్వం సొమ్ము చేసుకుందని, ధరలు పెరుగుతున్నందున ఇప్పుడు ఆ భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తోందని ఆయన విమర్శించారు. 'ఎన్నికల ఉపశమనం ముగిసింది. ద్రవ్యోల్బణం వేడి రాబోతోంది! ఏప్రిల్ 29 తర్వాత జాగ్రత్త -- పెట్రోల్, డీజిల్, ప్రతీదీ ఖరీదైపోతుంది. ముడిచమురు చౌకగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను జేబులో వేసుకుంది. ఇప్పుడు అది ఖరీదై, ఆ భారాన్ని మీపై మోపుతుంది'అని రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్ పోస్ట్లో పేర్కొన్నారు.

# దీదీకి ఓటమి భయం!

(మొదటి పేజీ తరువాయి)

తృణమూల్ కాంగ్రెస్కు పట్టున్న ప్రాంతంగా ఉన్న దక్షిణ బెంగాల్లో సైతం బిజెపికి సానుకూలత వచ్చినట్లు స్పష్టమవుతోంది. అందుకే మెజారిటీ సర్వే సంస్థలు బిజెపి దే విజయం అని తేల్చి చెప్పాయి. అదే సమయంలో కొన్ని సంస్థలు తృణమూల్ కాంగ్రెస్ మరోసారి అధికార పీఠంపై రావడం ఖాయమని తేల్చాయి. ఈ పరిణామాల నడుమ మమతా బెనర్జీ డిఫెన్స్ లో పడ్డారు. అయితే కొత్తగా ఆమె నోట నుంచి ఈవీఎంల తారుమారు.. ట్యాంపరింగ్ అనే మాట వినిపిస్తుండడంతో ఓటమి కోసం కుంటి సాకులు అని బిజెపి ఎదురుదాడి ప్రారంభించింది.

**మెజారిటీ సర్వేలు బిజెపికి మొగ్గు**

294 అసెంబ్లీ స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్లో బిజెపి 150 నుంచి 170 స్థానాల్లో విజయం సాధిస్తుందని మెజారిటీ సర్వే సంస్థలు చెప్పాయి. అప్పటినుంచి మమతా బెనర్జీకి కంటిమీద కునుకు లేకుండా పోతోంది. అయితే ఎన్నికల ముందు వరకు మమతా బెనర్జీ పట్టు బిగిస్తూ వచ్చారు. కానీ బిజెపి మాత్రం మమతా బెనర్జీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఏకీకృతం చేయగలిగింది. క్రమేపి సానుకూలమైన పరిస్థితులు బిజెపి చేతికి చిక్కాయి. ఎప్పుడైతే సర్వే సంస్థలు తమ ఫలితాలను వెల్లడించాయో అప్పటినుంచి మమతా బెనర్జీ ఈవీఎంల తారుమారు విషయాన్ని ప్రస్తావనకు తీసుకొచ్చారు. తాను పోటీ చేస్తున్న భవానిపురం నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను భద్రపరుస్తున్న స్ట్రాంగ్ రూములను ఆకస్మికంగా సందర్శించారు మమతా బెనర్జీ. దాదాపు నాలుగు గంటల పాటు అదే చోట తిరుగాడుతూ కనిపించారు. అయితే ఆమెలో ఓటమి భయం స్పష్టంగా తెలుస్తోందని బిజెపి చెబుతోంది. అదే జరిగితే పశ్చిమ బెంగాల్ కోటలో దీదీకి కష్టాలు ప్రారంభం అయినట్టే.

# వైసీపీకి కొడాలి నాని గుడ్ బై!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఆయన బిజెపిలో చేరడం ఖాయమన్న ప్రచారం నడుస్తోంది.

**నాలుగుసార్లు వరుసగా..**

గుడివాడ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు గెలిచారు కొడాలి నాని. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు ఓటమి ఎదురైంది. ఆయన టిడిపి అభ్యర్థి చేతిలో ఘోరంగా ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన తర్వాత పెద్దగా కనిపించలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి యాక్టివ్ అవుతున్న క్రమంలో ఆయన అరెస్టు తప్పదన్న ప్రచారం నడిచింది. సరిగ్గా అదే సమయంలో కొడాలి నాని అనారోగ్యానికి గురయ్యారు. గుండెపోటుతో బాధపడుతూ బొంబాయి లోని ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేసుకున్నారు. మూడు నెలల విశ్రాంతి అనంతరం మళ్లీ ఆయన గుడివాడ నియోజకవర్గంలో యాక్టివ్ అవుతారని వైసీపీ వర్గాలు చెప్పాయి. అదే మాదిరిగా అప్పుడప్పుడు వైసీపీ కార్యకలాపాల్లో కనిపించిన ఆయన తరువాత కనిపించకుండా మానేశారు. ఇటీవల మహారాష్ట్రకు చెందిన ఓ బిజెపి ఎమ్మెల్యే తో ఆయన బయట కనిపిస్తున్నారు. ఎంతో సాన్నిహిత్యం ఉంటే గాని ఆయన అలా బయటకు రారు. బిజెపిలో చేరుతున్నానని సంకేతాలు పంపించేందుకే ఆయన అలా వ్యవహరిస్తున్నారన్న టాక్ పొలిటికల్ సర్కిల్లో వినిపిస్తోంది.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కొడాలి నాని. 2004 ఎన్నికల్లో తొలిసారిగా గుడివాడ నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కానీ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చింది. 2009లో రెండోసారి గుడివాడ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు కొడాలి నాని. అప్పుడు కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత టిడిపికి గుడ్ బై చెప్పి జగన్ వెంట అడుగులు వేశారు నాని. అలా 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా మూడోసారి గుడివాడ నుంచి పోటీ చేసి గెలిచారు. 2019లో సైతం నాలుగోసారి పోటీ చేసి గెలిచిన కొడాలి నాని కి వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. 2024 ఎన్నికల్లో మాత్రం కొడాలి నాని టిడిపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

### వివాదాస్పద ముద్ర..

అయితే ఏ తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారో.. అదే పార్టీకి కొరకరాని కొయ్యగా మారిపోయారు కొడాలి నాని. చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. జుగుప్సాకరమైన మాటలతో రెచ్చిపోయేవారు. ఈ క్రమంలో కూటమి అధికారంలోకి రావడంతో కొడాలి నానిపై కేసులు ఉంటాయని అంతా భావించారు. అందుకు తగ్గ వ్యూహం రూపొందించిన క్రమంలో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. అయితే ఇప్పుడు కొడాలి నాని వైసీపీకి గుడ్ బై చెప్పి బిజెపిలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబితే మాత్రం జగన్మోహన్ రెడ్డికి షాక్ తగిలినట్టే. మరి ఇలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత ఉందో చూడాలి.



# పదవీ విరమణ వెంటనే కొలువు!

(మొదటి పేజీ తరువాయి)

అయిన తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం కీలక పోస్టును ఇచ్చింది. లక్షల రూపాయల వేతనంతో ఒక్క సలహాదారు పదవి అందించింది. గురువారమే రిటైర్మెంట్ అయిన ఆయనకు ఆగమేఘాల మీద పోస్టింగ్ ఇవ్వడం ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. గురువారం పదవీ విరమణ చేసిన ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారు పదవిలో నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రభుత్వం పదవి ప్రకటించడంలో తప్పులేదు. కానీ కొంత సమయం తీసుకుని ఇవ్వవచ్చు.

**సీఎం రేవంత్ కు ఆసక్తి..**

డిజిపిగా రిటైర్ అయిన శివధర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి అంత ఆసక్తి ఏమిటనేది ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రశ్న. పదవుల పంపకాల విషయంలో ముఖ్యమంత్రికి స్వేచ్ఛ ఉంటుంది. ఈ విషయంలో ఎవరు కాదనలేరు కూడా. కానీ ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెబుతూనే.. ఇప్పుడు లెక్కకు మించి సలహాదారులను నియమించడం పై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేసిన ఒక వ్యక్తికి వెంటనే లక్షల రూపాయలతో సలహాదారు పదవి ఇవ్వడం ఏమిటనేది ఇప్పుడు నేటిజనుల నుంచి వస్తున్న ప్రశ్న.

**భారీగా వేతనం...**

మరోవైపు శివధర్ రెడ్డి సలహాదారు పదవికి ఇచ్చే వేతనాలపై కూడా ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఆయన జీతం అక్షరాల నెలకు రెండు లక్షల 25 వేల రూపాయలు. ఆపై ఇంటి అద్దె కింద మరో 50 వేలు చెల్లిస్తారు. ప్రభుత్వ వాహనం, టిఎ/డిఎలతో పాటు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యాలు కూడా అందిస్తారు. మరోవైపు హోంశాఖ ఆయన కోసం ఒక ప్రత్యేక ఓ ఎస్ డి, ప్రైవేటు సెక్రటరీ, ఇద్దరు డ్రైవర్లు, నలుగురు సబర్డినేట్లను ఏర్పాటు చేసింది. ప్రత్యేక సెంట్రల్ ఏసీ తో కూడిన కార్యాలయాన్ని కూడా ఇస్తుంది. అయితే శివధర్ రెడ్డి విషయంలో ఇంతలా ఆసక్తి చూపడానికి కారణం ఏంటనేది ఇప్పుడు ఎదురవుతున్న ప్రశ్న.

### గతంలో ప్రధాన కార్యదర్శి విషయంలో..

అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నతాధికారులు రిటైర్మెంట్ అయిన తర్వాత ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శాంతకుమారి రిటైర్మెంట్ అయినప్పుడు కూడా ఇదే పరిస్థితి. ఆమె గత ఏడాది రిటైర్ అయ్యారు. కానీ అదే రోజు ఆమెకు కీలక పదవి అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థకు వైస్ చైర్పర్సన్ గా నియమించారు. అయితే డిజిపిగా పదవీ విరమణ చేసిన శివధర్ రెడ్డి అవసరం తెలంగాణకు ఉందని.. అందుకే ఆయనను సలహాదారు పదవిలో నియమించినట్లు సమర్థించుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం.

# అతివేగం.. 6 ప్రాణాలు బలి

మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. శంషాబాద్ శివారులో ఔటర్ రింగు రోడ్డుపై శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. చేవెళ్ల డీసీపీ యోగేశ్గౌతం తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్లలోని సర్దార్నగర్కు చెందిన కొడెం శ్రీనివాస్ (40), సనత్నగర్లో నివాసముండే బొల్లి శివకుమార్(37) వరుసకు బావబామ్మర్దులు. శుక్రవారం తెల్లవారుజామున రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురు కలిసి సనత్నగర్ నుంచి శివకుమార్కు చెందిన వ్యాగనార్ కారులో యాదగిరిగుట్ట దైవ దర్శనానికి వెళ్లారు. ఆ తర్వాత స్వర్ణగిరి ఆలయానికి వచ్చి సనత్నగర్కు తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గ మధ్యలో ఔటర్ రింగు రోడ్డుపై పెద్దగోల్కొండ--తొండుపల్లి మధ్యలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొంది.

**లారీ కిందకు దూసుకెళ్లిన కారు..**

అతి వేగంతో ఉన్న కారు లారీ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనతో కారులో ఉన్న ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా, ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. లారీ కిందకు దూసుకెళ్లిన కారును అతి కష్టం మీద వెనక్కి తీసి అందులోని ఉన్న మృతదేహాలను బయటకు తీశారు. తీవ్ర గాయాలైన కొడెం శ్వేతను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారును శివకుమార్ నడుపుతున్నట్టు గుర్తించారు.

**లారీ ఆగిన ఐదు నిమిషాల్లోనే**

చౌటుప్పల్లోని రైస్మిల్లు నుంచి నూకల లోడుతో నంద్యాలలోని లిక్కర్ ఫ్యాక్టరీకి లారీ బయలుదేరింది. ఔటర్ మీద పెద్దగోల్కొండ--తొండుపల్లి మధ్యలోకి రాగానే లారీ బ్రేక్లైనర్లు మొరాయించడంతో డ్రైవర్ శ్రీనివాస్ గమనించి రోడ్డు పక్కన నిలిపాడు. డ్రైవర్ బ్రేక్లను పరిశీలిస్తుండగా.. క్లీనర్ లారీపై ఉన్న తాడును సరి చేస్తున్నాడు. సాయంత్రం 4 గంటలకు లారీని నిలపగా, ఐదు నిమిషాల తర్వాత కారు వెనుక నుంచి వచ్చి ఢీకొన్నట్టు లారీ డ్రైవర్ శ్రీనివాస్ తెలిపాడు.

**మృతులు వీరే..**

బొల్లి శివకుమార్ (37), బొల్లి లాస్య అలియాస్ రెనికిండి రాజేశ్వరి (30) దంపతులు, వీరి కూతురు బొల్లి రిషిత (7)తో పాటు కొడెం శ్రీనివాస్(40), ఆయన కుమారులు కొడెం కృష్ణచంద్ర (13), కొడెం మాధవ్ (10) దుర్మరణం చెందగా, శ్రీనివాస్ భార్య శ్వేత (35) తీవ్ర గాయాలతో చికిత్స పొందుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా విషమంగానే ఉంది. శివకుమార్కు శ్వేత సోదరి అవుతారు. బొల్లి శివకుమార్ కామారెడ్డికి చెందిన లాస్య ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. లాస్య హైదరాబాద్లోని పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రధాన ఫుడ్ ఇన్స్పెక్టర్. కోడం శ్రీనివాస్ వేములవాడలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో మేనేజర్గా పనిచేస్తున్నాడు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కాలు విరిగింది. ఘటనా స్థలాన్ని చేవెళ్ల డీసీపీ యోగేశ్గౌతం పరిశీలించారు. డ్రైవర్ అలసిపోవడంతో నిద్రలోకి జారి ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. కారులో మరైదేనా సాంకేతిక సమస్యతో ప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలన చేస్తున్నామన్నారు. ప్రమాదానికి గురైన కారుపై అతి వేగంతో కారు నడిపినట్టు రెండు చలాన్లు ఉన్నాయి. రోడ్డు ప్రమాదానికి గురైన కుటుంబ సభ్యులంతా కలిసి చివరిసారిగా స్వర్ణగిరి దేవాలయం వద్ద సెల్ఫీ దిగారు.

# నేరగాళ్ల అంతు చూస్తాం

రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠాల అంతు చూస్తామని తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. నేరాల స్వరూపం మారుతోందని, నేరగాళ్లు సైతం పోలీసులకు పోటీగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయుధంగా మలచుకుని పంజా విసురుతున్నారని చెప్పారు. అప్రమత్తంగా ఉండడం ద్వారా వీటికి అడ్డుకట్ట వేయవచ్చునని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ముప్పును సామూహిక సమస్యగా గుర్తించి మూకుమ్మడి దాడికి పాల్పడితే సైబర్ నేరగాళ్లను కట్టడి చేసే అవకాశం ఉంటుందన్నారు. శుక్రవారం రాష్ట్ర పోలీస్ బాస్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడానికి రాష్ట్ర స్థాయిలో రోడ్డు భద్రత నిర్వహణ బ్యూరోను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగణంగా పోలీసుల పనితీరు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసులు దేశంలో ఒక బ్రాండ్‌గా నిలుస్తూ నెంబర్ 1 స్థానం సంపాదించుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఏఐని ఉపయోగించుకుంటూ మరిన్ని విజయాలను సాధిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఏటా 7,500 మంది మరణిస్తున్నారని, దీనిని నివారించడానికి సమగ్ర



వ్యూహాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. అందుకే, రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయిస్తున్నామన్నారు. సీట్‌బెల్ట్ లాంటి ప్రాథమిక ఉల్లంఘనలపై అన్ని చోట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. గ్రేహౌండ్స్, ఎస్ఐబీలలో మిగులు సిబ్బందిని సీఐడీ, ఏసీబీ, ఈగల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు కేటాయిస్తామన్నారు. 19 వేల పోలీసుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తొలి దశలో 5 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వ ఆమోదం లభించిందని చెప్పారు. అజ్ఞాతంలో ఉన్న కొద్దిమంది మావోయిస్టు నాయకులు జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించడంతో పాటు వారి ప్రవర్తనను గమనిస్తుంటామని అన్నారు. సోషల్ మీడియాలో ఇతరుల వ్యక్తిత్వాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం, దూషణలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పోలీసు అధికారులు సంప్రదాయాలు, మర్యాదలు మర్చిపోతున్నారని, అవన్నీ గుర్తు చేసి సమన్వయంతో పనిచేసేలా చేస్తానన్నారు. నేరాల దర్యాప్తులో పూర్తిగా సీసీ కెమేరా ఫుటేజ్‌పైనే ఆధార పడుతున్నార ని, అవి లేనిచోట అశక్తులుగా మారుతున్నారని, ఇది ప్రమాదకరమైన ట్రెండ్ అని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సంఘటన స్థలంలో దొరికిన ఆధారాలతో కేసును ఛేదించేవారని, ఈ పద్ధతి సమాంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు. దర్యాప్తులో లెగ్‌వర్క్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తుది దశకు వచ్చిందని, మరికొద్ది రోజుల్లో అదనపు చార్జిషీట్ కోర్టులో దాఖలు చేస్తామని అన్నారు. బాధ్యతల స్వీకారం అనంతరం డీజీపీ ముఖ్యమంత్రి రేవంతరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్‌లో ఒకరికే!

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత కొంతకాలంగా ఆయన మంత్రి పదవి ఆశిస్తున్నారు. దక్కక పోయేసరికి తీవ్ర ఆవేదనతో ఉన్నారు. చాలా అసంతృప్తిగా మాట్లాడుతున్నారు. అయితే మొన్న ఆ మధ్యన రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలవడంతో కొత్త ప్రచారం మొదలైంది. సీఎం రేవంత్ తో ఆయన సందీప్ చేసుకున్నట్లు టాక్ నడిచింది. అయితే రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆయన సోదరుడు వెంకటరెడ్డిని ఏం చేస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న. అయితే ఇద్దరిలో ఒకరిని మాత్రమే మంత్రివర్గంలో ఉంచాలని హై కమాండ్ సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

**మంత్రి పదవి హామీ తోనే..**

వాస్తవానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి నుంచి కాంగ్రెస్లో చేరే సమయంలో మంత్రి పదవి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే వివిధ సమీకరణల నేపథ్యంలో అదే పార్టీలో సీనియర్ నేతగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ముందుగా మంత్రివర్గంలోకి



అవకాశం ఇచ్చారు. రాజగోపాల్ రెడ్డితో పోల్చుకుంటే వెంకటరెడ్డి సీనియర్ మోస్ట్ లీడర్. పైగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నేత. అందుకే వెంకటరెడ్డికి అవకాశం ఇచ్చి.. రాజగోపాల్ రెడ్డి ని పక్కన పెట్టారు. అయితే ఇప్పుడు ఇద్దరిలో ఒకరికి మాత్రమే మంత్రి పదవి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలంటే వెంకటరెడ్డి వైదొలగాల్సిందే.

**సీనియర్ మోస్ట్ లీడర్..**

కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సీనియర్ మోస్ట్ లీడర్. వరుసగా ఐదుసార్లు నల్గొండ శాసనసభ నియోజకవర్గం నుంచి గెలిచారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి చేపట్టారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేసరికి రేవంత్ మంత్రివర్గంలో మరోసారి ఛాన్స్ దక్కించుకున్నారు. అయితే ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. 2009లో తొలిసారిగా భువనగిరి నుంచి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. 2016 లో ఎమ్మెల్సీ అయ్యారు. 2018లో మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. తరువాత బిజెపిలో చేరిపోయారు. అక్కడ ఉప ఎన్నిక లో మాత్రం ఓడిపోయారు బిజెపి అభ్యర్థిగా. సరిగ్గా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. గెలిచిన నాటి నుంచి మంత్రి పదవి కోసం రచ్చ రచ్చ చేస్తున్నారు. అయితే ఇప్పుడు హై కమాండ్ మెలిక పెట్టినట్లు తెలుస్తోంది. సోదరుల్లో ఒకరికి మాత్రమే మంత్రి పదవి అని తేల్చి చెప్పినట్లు సమాచారం.

# బాలానగర్ పారిశ్రామిక వాడలో రెపరెపలాడిన ఎర్ర జెండా

**బాలానగర్, మే 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక వాడ లలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండాలు ఎగరావేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ సీనియర్ నాయకులు కామ్రేడ్ బిన్ సుదర్శన్, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం అమరులైన కార్మికుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తాం అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4లేబర్ కోడ్ లను తెచ్చింది వాటిని నిలిపి వెయ్యాలి. యాజమాన్యాల శ్రేయాస్ లే ముఖ్యం అనేలా ఉంది, కార్మికుల గోస నీకు కనబడటం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8గం. ల పని ని రద్దు చేసి 12,14,16 గం. పని చెయ్యాలని చట్టం తేవడం దుర్మార్గం అని అన్నారు. దేశం లో యుద్ధం పేరు తో దగా చేస్తుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని హెచ్చరించారు. మే డే సందర్భంగా దేశ ప్రజలకు గ్యాస్ ధరలు పెంచారు, రేపో మాపో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారు, దేశం లోని కార్మిక ప్రజలను వ్యవసాయ కూలీలను రోడ్ పాలు చేస్తుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. కార్మిక ప్రజలకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రష్యా తో ఇండియా కృడ్ అయిల్ ఎక్కువ మొత్తం లో తెచ్చుకోవాలి అని అన్నారు. దేశం లో ఆర్థిక సంక్షోభం వైపు వెళ్తుంది అని, దేశాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తిరోగమానం వైపు నడిపిస్తుంది అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ అడుగు లో మడుగులు వేస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు ఏమి చెయ్యకపోవడం ఏంటి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష పార్టీ లను కలుపుకొని




కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ఎం. శంకర్, ఏ. విజయ, పి. శంకర్, చైతన్య, సబియా, మంజుల, బి. రాము, హరి కృష్ణ, అంజి, మల్లేష్, యాదవ రెడ్డి, రాజు, నాగేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో ఘనంగా మేడే వేడుకలు

**కార్మికుల హక్కుల కోసం పోరాడాలని గిరి యాదయ్య పిలుపు.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ?ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకుని, మర్రిగూడ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. 140 ఏళ్ల క్రితం కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం నేడు ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యాజమాన్యాలు కార్మికులపై పని భారం పెంచుతూ, సరైన సమయానికి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పదేళ్లుగా పనిచేస్తున్న, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులరైజ్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,



నాయకులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, మండల కన్వీనర్ ఏర్పుల పద్మ, సల్వోజ్ రామలింగ చారి, మైలారం నరసింహ, గడగోటి వెంకటేష్, పగిళ్ల రామచంద్రం, ఏరుకొండ రాఘవేంద్ర, నక్క నరసింహ, గుండెపురి నరసింహ, ఊరిపక్క వెంకటయ్య, రామావత్ జయమ్మ, అబ్బనగోని యాదయ్య, మేడే ప్రకాష్, పగిళ్ల సత్యనారాయణ, తిప్పర్తి జయమ్మ, అమరబాద్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవిష్యత్‌పై పార్టీ విజన్, రోడ్‌మ్యాప్‌ను వివరిస్తానని ప్రకటనకొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కవిత తొలిసారి మీడియా ముందుకు!కొత్తగా ఏర్పాటైన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా ముందుకు రానున్నారు. మే 2వ తేదీ (శనివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగే 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఈ కార్యక్రమాన్ని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంపై కవిత స్పందిస్తూ, తన కొత్త పార్టీని విజయవంతంగా ప్రారంభించిన అనంతరం జర్నలిస్టులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిన తమ పార్టీ సమగ్ర దార్శనికతను, రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా పంచుకుంటానని ఆమె పేర్కొన్నారు.కొత్త పార్టీని స్థాపించిన తర్వాత కవిత తొలిసారిగా అధికారికంగా మీడియా సమావేశంలో పాల్గొంటుండటంతో ఈ కార్యక్రమానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. తెలంగాణ అభివృద్ధిపై ఆమె ప్రకటించబోయే ప్రణాళికలు, పార్టీ విధానాలు ఎలా ఉండబోతున్నాయనే విషయంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

# ఫిట్‌మెంట్‌తో ఐదు డీఏలు

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. దీంతో.. రెండో పీఆర్సీ చైర్మన శివశంకర్ నుంచి నివేదిక తెప్పించుకుని, పరిశీలిస్తామని.. తర్వాత మరోసారి ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి మాట్లాడుతామని డిప్యూటీ సీఎం చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను పీఆర్సీ ఫిట్‌మెంట్‌తో విలీనం చేసి చెల్లిస్తామన్నారు. ఇక పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.6 వేల కోట్ల బిల్లులను ఒకేసారి 100 రోజుల్లో చెల్లించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్సుకు ప్రతి నెలా రూ.1,000 కోట్ల చొప్పున విడుదల చేస్తామని తెలిపారు. జూన్ 2 నుంచి ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఇక సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన విధానాన్ని తేవాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరగా.. దీనిపై మరోసారి సంఘాల నేతలతో చర్చిస్తామన్నారు. ఉద్యోగుల 63 డిమాండ్లలో పాక్షికంగా పరిష్కరించిన 26 డిమాండ్లు, పెండింగ్‌లో ఉన్న 37 డిమాండ్లను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో చర్చకు పెట్టి.. 30 రోజుల్లోగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అయితే ఈ సమస్యలన్నింటినీ ఒకటి రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని, తర్వాత ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడుతానని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన నిరాహార దీక్షల నిర్ణయాన్ని విరమించుకోవాలని భట్టి విక్రమార్క కోరారు. అయితే తమపై ఉద్యోగుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉందని, ముఖ్యమంత్రితో మాట్లాడి సమావేశం ఏర్పాటు చేయించాలని ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశం తర్వాత నిరాహార దీక్షలను విరమించుకోవాలా, చేపట్టాలా అన్నది నిర్ణయించుకుంటామని చెప్పారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం లో పాల్గొన్న పిల్లుట్ల రఘు

**బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మట్టపల్లి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం**

**స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి**

**హుజూర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు**

**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్:** హుజూర్నగర్ నియోజకవర్గం మట్టపల్లిలో కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ చతుర్దశి లో స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది . అనంతరం రఘు మాట్లాడుతూ భక్తుల కోరికలు నెరవేరాలని, ఆరోగ్య సమస్యలు తొలగిపోవాలని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో చల్లగా ఉండాలని ఆ దేవుని కోరుకున్నాను అని తెలియజేశారు. ఇప్పటివరకు మనం ప్రతి గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాం ఇకనుండి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి అండగా నిలుద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రామాలయానికి శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపనతో మరింత వైభవం

### శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి

**440 ఏళ్ల చరిత్ర గల పురాతన ఆలయం అందరి సహకారం తో పునర్నిర్మించుకున్నాం**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :కూకట్ పల్లి గ్రామం లో గల రామాలయానికి శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపనతో మరింత వైభవం సంతరించుకుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ హనుమద్ మూర్తులు స్థాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శాంతి పాఠం, మూలమంత్ర హవనాలు, మహా పూర్ణాహుతి అనంతరం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిచే శ్రీ గరుడ, హనుమద్ మూర్తులు లకు కుంభ ప్రోక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ఈ కూకట్ పల్లి రామాలయం శ్రీ గరుడ హనుమద్ మూర్తుల స్థాపనతో మరింత వైభవం సంతరించుకుందని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులకు, ఆలయ కమిటీ సభ్యులకు, ప్రజలకు మంగళ శాసనాలు అందించారు. అలాగే రాముల వారి వైభవం శ్రీ గరుడ, హనుమద్ మూర్తులు దేవాలయం ముందు ఎందుకు ఉన్నారో అన్న ఇతివృత్తాన్ని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 440 ఏళ్ల చరిత్ర గల పురాతన ఆలయం అందరి సహకారం తో పునర్నిర్మించుకుని నేడు27 అడుగుల ఏకశిలా శ్రీ గరుడ, హనుమద్ మూర్తులు స్థాపన మహోత్సవ కార్యక్రమం చిన్న జీయర్ స్వామి వారిచే అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని తెలిపారు. 22వ తేదీ నుంచి ఆలయం వద్ద యజ్ఞాలు, యాగాలు చేసుకుని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిచే కుంభ ప్రోక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది అని అన్నారు. భక్తులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ సీత రామచంద్రులు ఆశీస్సులు పొందారని, అలాగే ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాల తో, పల్లెలు పాడిపంటలతో కళకళలాడుతూ, విద్యార్థులు అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆ సీతా రామచంద్రులు ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం, ఆ సీతారామ చంద్రుల కళ్యాణం, పట్టాభిషేకం, అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రామాలయ మాజీ చైర్మన్ నాయినేని శ్రీనివాస రావు (తులసి రావు), మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, పగుడాల బాబురావు, ఆవుల రవీందర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నాయినేని సూర్యరావు, తూముకుంట మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మన మాటలు ఆయుధాలా? ఆశీస్సులా?



**మనిషి జన్మించినప్పటి నుండి రెండు శక్తులు అతనిలో సహజంగానే ఉంటాయి ఒకటి హింస, మరొకటి మాట. హింస శరీరాన్ని గాయపరిస్తే, మాట మనసును తాకుతుంది. శతాబ్దాల మానవ చరిత్రను తిరగేస్తే ఒక సత్యం స్పష్టంగా కనిపిస్తుంది కత్తికన్నా కలం బలమైనది అని మన పెద్దలు ఎందుకు అన్నారో అర్థమవుతుంది. కానీ, నేటి ఆధునిక, వేగవంతమైన ప్రపంచంలో ఈ మాటల శక్తి నిజంగా హింసను ఆపగలదా? కేవలం వాక్యాలు రక్తపాతాన్ని నివారించగలవా? ఈ ప్రశ్న నేడు మన సమాజానికి అత్యంత ఆవశ్యకమైన చింతనను డిమాండ్ చేస్తోంది. మనం జీవిస్తున్న ఈ క్లిష్ట సమయంలో, మాటల బాధ్యతను, వాటి ప్రభావాన్ని లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.**

వేదకాలం నాటి నుండి మాటకు అపార శక్తి ఉందని మన సంస్కృతి ఘోషించింది. వాక్కు అనేది బ్రహ్మశక్తికి సమానమని ఋషులు బోధించారు. మనం పలికే ప్రతి మాట ఒక సంకల్పం. అది మనిషిని నిర్మించగలదు, అలాగే కూల్చగలదు. గౌతమ బుద్ధుడు యుద్ధభూమికి వెళ్ళి, ఆయుధాన్ని పట్టుకోకుండానే, కేవలం మాటతో అంగులిమాలుడి వంటి క్రూరమైన హంతకుని హృదయ పరివర్తన కలిగించాడు. అది మాట యొక్క మంత్ర శక్తి.మహాత్మా గాంధీ తుపాకీ పట్టుకోకుండా, కేవలం మాటలు, సత్యాగ్రహం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికించాడు. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ నాకు ఒక కల ఉంది (× ష్ఘుజవ ఖ ఽతీమ్గుఎ) అని మాట్లాడినప్పుడు, వేలాది మంది హృదయాల్లో సమానత్వం అనే జ్వాలలు వెలిగాయి. నెల్సన్ మండేలా 27 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అనుభవించినా, విడుదలయ్యాక ప్రతీకారం తీర్చుకోకుండా క్షమ అనే మాటను ఎంచుకున్నాడు. ఆ ఒక్క మాట దక్షిణాఫ్రికాను అంతర్యుద్ధం నుండి రక్షించింది. ఇవి కేవలం చారిత్రక సంఘటనలు కావు; మాటలకు ఎంతటి అద్భుత శక్తి ఉందో చెప్పడానికి నిదర్శనాలు.హింసను మాటలతో ఆపాలంటే, ముందు హింస ఎక్కడ నుండి పుడుతుందో మనం అర్థం చేసుకోవాలి. నిపుణుల పరిశీలన ప్రకారం, హింస ప్రధానంగా మూడు కారణాల వల్ల జన్మిస్తుంది --- అజ్ఞానం, అన్యాయం, మరియు అభద్రత. ఎవరైనా హింసకు పాల్పడతారంటే, వారిలో సాధారణంగా ఈ మూడింటిలో ఏదో ఒకటి బలంగా ఉంటుంది. వారు సమాజం నుండి దూరం చేయబడి ఉంటారు, వారి బాధను వినే వారుండరు, వారి ఆక్రందనలకు ఎవరూ విలువ ఇవ్వరు.మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ ఒకసారి అన్నట్లు, హింస అనేది వినబడని వారి భాష (ఎఱశీశ్రీవఅఎవ అం ్ష్ట్రవ శ్రీఋఅస్త్రఋస్త్రవ శీట ్ష్ట్రవ బఅష్ట్రమఋతీం). ఒక హింసాత్మక వ్యక్తికి నేరుగా హింస మానేయి అని శాసించడం వల్ల ఆగదు. కానీ అతని మాట వినడం, అతని బాధను అర్థం చేసుకోవడం, అతని సమస్యకు సానుభూతితో పరిష్కారం చూపించడం ఇవే నిజమైన మాటల శక్తులు. ప్రపంచవ్యాప్తంగా నేడు శాంతి విద్య (ష్ట్రమఎవ జుుబఎష్ఛఅశీఅ) ద్వారా పాఠశాల స్థాయి నుండే పిల్లలకు సంభాషణ (ఱఋశ్రీశీస్త్రబవ) ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం నేర్పుతున్నారు. ఆ ప్రయత్నాలు ఎంత సఫలం అవుతున్నాయో గమనిస్తే, మాటల శక్తిపై మనకు నమ్మకం పెరుగుతుంది.అయితే, ప్రతి నాణేనికి రెండు పార్శ్వాలు ఉన్నట్లే, మాటలకూ పరిమితులు ఉన్నాయి. మాటలు ఎల్లప్పుడూ హింసను ఆపలేవు. కొన్ని పరిస్థితుల్లో కేవలం మాటలు చాలవు. 1930లలో హిట్లర్ యూదులను ఊచకోత కోస్తున్నప్పుడు, కేవలం చర్చలతో ఆపడం సాధ్యపడలేదు. అటువంటి సందర్భాల్లో వ్యవస్థ జోక్యం, చట్టం అమలు అవసరమవుతాయి. అందువల్ల మాటలు ఏకైక పరిష్కారం అని భావించడం అమాయకత్వం. ముఖ్యంగా నేటి సోషల్ మీడియా కాలంలో, మాటలే హింసకు ప్రధాన కారణమవుతున్నాయి. మనం దేని గురించి మాట్లాడుతున్నామో, ఎలా మాట్లాడుతున్నామో అనే దానికంటే, దేనిని విస్మరిస్తున్నామో అన్నది ముఖ్యం. ఒక్క వదంతి (=బఎశీతీ), ఒక్క రాజకీయ ఉద్రేకపూరిత ప్రసంగం చాలు గ్రామాలు రగిలిపోవడానికి, నిర్దోషులు నేలకూలడానికి. అంటే మాటలు రెండు ధారలు కలిగిన కత్తి వంటివి. సరిగ్గా ఉపయోగిస్తే గాయాలను మాన్పుతాయి, దుర్వినియోగిస్తే ప్రాణాలను హరిస్తాయి.

హింసను ఆపడానికి మాటలకన్నా ముఖ్యమైనది వినడం. ఈ రోజు మనం వినడానికి కంటే మాట్లాడటానికే ప్రాధాన్యత ఇస్తున్నాం. చర్చ అంటే ఇద్దరు వ్యక్తులు తమ వాదనలను ఒకరిపై ఒకరు రుద్దుకోవడం కాదు; ఇద్దరు వ్యక్తులు పరస్పరం ఒకరి బాధను మరొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం. ఎవరైనా కోపంగా ఉన్నప్పుడు, వారి అరుపుల వెనుక ఉన్న నిస్సహాయతను గుర్తించడం నేర్చుకోవాలి. నిజమైన మేధావి, మాటలతో ఎదుటివారిని ఓడించడు, మాటలతో ఎదుటివారి హృదయాన్ని గెలుచుకుంటాడు. నేటి తెలుగు సమాజంలో ఈ చింతన మరింత అవసరం. రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం, కుల, మతాల పేరుతో జరిగే విద్వేష ప్రసంగాలు, ఇంటర్నెట్ ద్వారా క్షణాల్లో వ్యాపించే దుష్ప్రచారాలు ఇవి నేడు మన సమాజాన్ని అంతర్గతంగా విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రతి వ్యక్తికి ఒక ప్రశ్న తప్పనిసరిగా ఉద్భవించాలి నేను మాట్లాడే మాటలు, నేను పంచుకునే సమాచారం హింసను ఆపుతున్నాయా, లేక రగిలిస్తున్నాయా?ఒక నాయకుడు ప్రసంగిస్తే వేలాది మంది అనుసరిస్తారు. ఒక టీచర్ తరగతిలో చెప్పిన మాటలు పిల్లల జీవితాలను మలుపుతాయి. ఒక తల్లి ఇంట్లో చెప్పే కథలు, విలువలు ఆ పిల్లల మనసులో ఎన్నటికీ చెరిగిపోని ముద్రలు వేస్తాయి. అందుకే మాటల బాధ్యత అందరిదీ. ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ఫార్వర్డ్ చేయడానికి ముందు ఒక నిమిషం ఆలోచించండి. ఆ మాట ఎవరికైనా హాని చేస్తుందా? ఎవరినైనా కించపరుస్తుందా? అని స్వయంగా ప్రశ్నించుకోండి. ఈ చిన్న అప్రమత్తత, బాధ్యతాయుతమైన ప్రవర్తన మన చుట్టూ ఉన్న సమాజాన్ని సురక్షితంగా ఉంచుతాయి.

ప్రపంచంలో ఎన్నో దశాబ్దాల పాటు సాగిన యుద్ధాలు, వివాదాలు చివరికి చర్చల ద్వారానే ముగిశాయి. 1979 ఇజ్రాయెల్-ఈజిప్ట్ శాంతి ఒప్పందం, 1998లో ఉత్తర ఐర్లాండ్‌లో జరిగిన గుడ్ ఫ్రైడే అగ్రిమెంట్ ఇవన్నీ రక్తపాతం తర్వాత, చివరకు మాటల ద్వారా, చర్చల ద్వారా సాధ్యమైన శాంతికి నిదర్శనాలు. వేలకొలది మంది ప్రాణాలు కోల్పోయిన తర్వాత, అక్కడ మళ్ళీ మాటలే పరిష్కారాన్ని తెచ్చాయి. అప్పుడు మనసులో ఒక ఆలోచన మెరుపులా వస్తుంది ఆ ప్రాణ నష్టం జరగకముందే ఈ మాటలు మాట్లాడుకుని ఉంటే బాగుండేది కదా! అని.అందుకే మాటలు ముందు, హింస ఎన్నటికీ వద్దు అనేది ఒక నినాదం కాదు అది మానవత్వం యొక్క ఉన్నత స్థితి. శాంతి విద్య, మధ్యవర్తిత్వ శిక్షణ, సహానుభూతి (జుఎజూఛ్ష్ట్రం) పెంపొందించుకోవడం ఇవి ఈ తరానికి మనం అందించవలసిన అత్యంత విలువైన ఆస్తి.హింసను మాటలతో ఆపగలమా? అనే ప్రశ్నకు సమాధానం అవును కానీ సరైన మాటలతో మాత్రమే అని. ప్రేమతో చెప్పిన మాటలు, సత్యంతో కూడిన మాటలు, కరుణతో నిండిన మాటలు హింసను ఆపగలవు. అదే సమయంలో, అసత్యంతో, ద్వేషంతో, స్వార్థంతో చెప్పిన మాటలు హింసకు ఆజ్యం పోస్తాయి.

బుద్ధుడు చెప్పిన మాటలు ఈ వ్యాసానికి ముగింపు గా మూడు విషయాలు దాచిపెట్టడం అసాధ్యం సూర్యుడు, చంద్రుడు, మరియు సత్యం. హింసను ఆపాలంటే, మనం మాటల ద్వారా సత్యాన్ని, ప్రేమను, శాంతిని ప్రసరింపజేయాలి. అది ఒక్కొక్కరి నుండి మొదలై, ఒక కుటుంబానికి, ఒక గ్రామానికి, ఒక దేశానికి, చివరకు ప్రపంచానికి వ్యాపిస్తుంది. మాటలు మారిస్తే మనసులు మారతాయి, మనసులు మారిస్తే మనుషులు మారతారు, మనుషులు మారిస్తే మన ప్రపంచం మారుతుంది. హింస అంతమై, శాంతి మిగులుతుంది. ఈ స్వప్నాన్ని నిజం చేయడం మన అందరి బాధ్యత, మనందరి కర్తవ్యం. మనం పలికే ప్రతి మాట ఒక కొత్త ప్రపంచానికి పునాది కావాలి.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


# కేసీఆర్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళిత బంధుకు “జై భీమ్” అన్నట్టే అయింది

### మోసపోయాం, గోసపడుతున్నాం.

### దళితుల సంక్షేమం - నెరవేరని ఆశలా ?

**సంస్థాన్ నారాయణపురం, మే 01(క్రైమ్ మిర్రర్):** దళిత బంధు పథకం గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రాత్మకంగా సమాజంలో కులవివక్షను ఎదుర్కొంటున్న,అనగదొక్కబడిన దళితులకు సమాజంలో పేదరికాన్ని తగ్గించడం, సామాజిక - ఆర్థిక స్థితిని పెంపొందించే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన ఒక విప్లవాత్మక పథకం దళిత బంధు. ఈ పథకం ద్వారా దళిత కుటుంబాలను ఆర్థికంగా, స్వయం సమృద్ధిగా మార్చడం కొరకు బ్యాంకు తో సంబంధం లేకుండా ఒక్కసారిగా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం, (100% గ్రాంట్ సబ్సిడీని) అందించి దళితుల కుటుంబాలలో వెలుగులు నింపిండు కేసీఆర్. వాటితో తద్వారా స్వావలంబన పొందేందుకు మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడానికి అవకాశాలు సృష్టించింది ప్రభుత్వం, దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన దళిత కుటుంబాలు ఆదాయాన్నిచ్చే వ్యాపారాలు వారికి ఇష్టమైన రంగంలో రాణించి నేడు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారంటే కారణం కేసీఆరే... సమాజంలో దళితులపై కులవివక్ష మనందరికీ తెలియంది కాదు- అసలు కనీసం మనుషులుగా కూడా గుర్తింపుకు నోచుకోని వర్గాలుగా దళితులను సమాజం చూస్తున్న పరిస్థితులు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి ఊరు, ప్రతిపల్లె, ప్రతి వాడను కేసీఆర్ పర్యటిస్తు ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న సందర్భంలో.. రాష్ట్ర ఏర్పాటు ఎంత ముఖ్యమో స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత దళిత వర్గాలను బాగు చేయడం కూడా అంతే ముఖ్యమని ఆనాడే భావించిండు కేసీఆర్. బి(టి)ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడగా - నూతన రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్రం తెచ్చిన నేతనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి భాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో కొత్త రాష్ట్రం ఒక్కొక్కటిగా అన్ని మెరుగుపరుచుకుంటూ కరెంటు, నీళ్లు, నియామకాలు, రాష్ట్ర అభివృద్ధి ఇలా క్రమ,క్రమంగా సమస్యలను అధిగమిస్తూ, పరిష్కరించుకుంటూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలన విభాగంలో అభివృద్ధిలో ప్రథమ శ్రేణిలో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దే. మొదటి పీరియడ్ ప్రభుత్వ ముగిసింది. మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికి అవసరమైన ప్రధాన సమస్యల సర్దుబాటు పరిష్కారం పూర్తయిన నేపథ్యంలో కేసీఆర్ నాటి ఉద్యమ సమయంలోని జ్ఞాపకాలను,మనసును కదిలించిన సంఘటనలు ,ఒక దళిత మహిళ కూతురి పెండ్లి కి అల్లుడికి ఇచ్చిన హామీని నెలబెట్టుకొవాడం కొసం పడిన తిప్పలను గుర్తు చేసుకొని, దళితుల జీవన విధానం వారి స్థితిగతులు,కుల వివక్షను స్వయంగా నాడు చూసిండు కాబట్టి. ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకొని దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు సమాజంలో ఆర్థికంగా బలోపేతమై ఆత్మగౌరవంతో జీవించాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున వారికి ఇష్టమైన వ్యాపారాలు, వివిధ పరిశ్రమల స్థాపనకు నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిస్థాయి సబ్సిడీతో, బ్యాంకుకు సంబంధం లేకుండా రూ. 10 లక్షలు నేరుగా దళిత కుటుంబానికి అందించాలనీ నిర్ణయించి దానిని దళిత బంధు పథకంగా రూపకల్పన చేసిండు మహనీయుడు కేసీఆర్ ,నా దృష్టిలో కేసీఆర్ మరో అంబేద్కరు డే అని చెప్పకు తప్పదు.

ఇలా దళిత బంధు పథకం ప్రారంభమై విడతలవారీగా ప్రతి దళిత కుటుంబానికి అందించాలని ప్రభుత్వం నిర్ణయించి క్రమక్రమంగా ఇస్తూ వస్తున్న తీరును, కేసిఆర్ కు వచ్చే ఆదరణ మంచి పేరును,జీర్ణించుకోలేక కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు దళితులు బాగుపడుతుంటే తట్టుకోలేక వారి రాజకీయ ప్రయోజనం కోసం దళితుల్లో వర్గాలుగా విభజించి, ఫలానా సామాజిక వర్గానికి ఎక్కువ దళిత బంధు నిధులు మంజూరు అవుతున్నాయని, మీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని దళిత బంధు పథకాన్ని ఇచ్చిన ప్రతి ఊర్లో ఆ వర్గం, ఈ వర్గం అని దళితుల్లోనే చీలికలు తెచ్చి దళిత జాతిని ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తున్న నాటి ప్రభుత్వం పై, బిఆర్ఎస్ పార్టీ పై వ్యతిరేకత వచ్చే విధంగా దళిత సమాజాన్ని పావులుగా వాడుకొని



లబ్ధిపొందిన పార్టీలుగా చరిత్రలో నిలిచిపోతాయి కాంగ్రెస్, బిజెపి పార్టీ లు.

సలు ముఖ్యంగా మాట్లాడుకోవాలి అంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని .. కాంగ్రెస్, బిజెపిలు,దళిత సంఘాలు ఏ ఒక్కరు కూడా తెలంగాణలో దళితులను ఆదుకునేందుకు సంక్షేమ పథకం తీసుకురావాలని ప్రభుత్వాన్ని అడిగింది లేదు. ధర్నాలు చేయలేదు, నిరసనలు తెలపలేదు, కనీసం ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు విజ్ఞప్తులు కూడా చేయలేదు. స్వయంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆరే.. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితవాడల్లో పర్యటిస్తున్న సమయంలో దళితుల జీవన విధానం,అణచివేత ,కులవివక్షను అనుభవిస్తున్న తీరు మనసును కదిలించే సంఘటనలకు రూపమే దళిత బంధు పథకం. ప్రస్తుత సమాజంలో రూ.10 వేల రూపాయలు కూడా అవసరానికి ఇవ్వమని ఎవరిని అడిగిన ఇవ్వని పరిస్థితులు ఉన్న రోజులివి.. ఒకవేళ ఇచ్చిన షరతులు,ఉన్న సొమ్మును తనఖా పెట్టుకొని ఇచ్చే రోజులువి. కనీసం ఒక సంక్షేమ పథకం ప్రభుత్వం రూపకల్పన చేసి ప్రవేశపెట్టలంటే ఎంత పెద్ద ఎత్తున ఆ వర్గాల ప్రజల నుంచి నిరసనలు, ధర్నాలు,రాస్తారోకోలు విజ్ఞప్తులు రావాలే.. కానీ ఇవన్నీ ఏమీ లేకుండా మానవత్వం ఉన్న గొప్ప నాయకుడు కేసిఆర్ దళిత బంధు ప్రవేశపెట్టి దళిత జాతి బాగు కొరకు ఎలాంటి షరతులు లేకుండా రూ.10 లక్షల రూపాయలతో స్వయం ఉపాధిలో రాణించి,ఆత్మగౌరవంతో జీవించమని సహాయం చేస్తే దళిత సమాజం ఎంత కృతజ్ఞత భావంతో ఉండాలె.

రాజకీయా లబ్ధి కోరకు,అవకాశవాద కాంగ్రెస్,బిజెపి నాయకుల అబద్ధపు మాటలకు దళిత సమాజం వారి ఉచ్చులో పడి అన్నం పెట్టిన చేతులనే,ఇబ్బంది పెట్టే పరిస్థితులకు దళిత సమాజం నెట్టివేయబడ్డారంటే.. ఒకసారి దళిత బిడ్డలు ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఆదుకున్నది ఎవరు ? ఆగం చేస్తున్నది ఎవరు ? అనేది గమనించుకోవాలి. విజ్ఞులైన దళిత సమాజమా ఒక్కసారి ఆలోచించండి మన దళితులను, మన బ్రతుకులను మార్చే పార్టీ బిఆర్ఎస్సే,నాయకుడు కేసీఆరే. దళిత సమాజం మేలుకొరకు, దళితుల అభ్యున్నతి కొరకు పుట్టుకొచ్చిన కొన్ని దళిత సంఘాల పెద్దలకు కూడా ఈ సందర్భంగా ఒక విజ్ఞప్తి చేస్తున్నాం, దళితులు ఆర్థికంగా బలోపేతమై ఆత్మగౌరవంతో జీవించేందుకు సహకరించే పార్టీలకే మద్దతుగా నిలవండి లేకుంటే రానున్న రోజుల్లో మీ నాయకత్వం పై దళిత సమాజానికి విశ్వాసం పోతుందనే విషయాన్ని గుర్తుంచుకోండి.సరే ఇదంతా ఒక భాగమైతే అబద్ధపు హామీలను చెప్పి గత ఎన్నికల్లో గద్దనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ముఖ్యమంత్రి నాటి పిసిసి అధ్యక్షుడిగా దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పేరుతో రూ. 12 లక్షల ఆర్థిక సాయం చేస్తామని చెప్పినారు. కేసిఆర్ దళితబంధు పేరుతో రూ.10 లక్షలే ఇస్తుండు మేము అధికారంలోకి వస్తే అంబేడ్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు ఇస్తామన్నారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచారు ఈ హామీని,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సం,రాలు పూర్తయినా కూడా రూ. 12 లక్షలు కాదు కదా ఒక్క దళిత కుటుంబానికి కూడా రూ. 12 రూపాయలు కూడా ఇవ్వలేదు.దళితులను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో దళిత కుటుంబాలకు దళిత బంధు ద్వారా రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం చేస్తుంటే, విడతల వారిగా క్రమక్రమంగా అందరికీ చేరుతాయనే విషయాన్ని పథకం ప్రారంభనికి ముందు నుంచి చెబుతూ వస్తుంటే దళిత బంధు పథకం ఎంపిక చేసిన గ్రామాలలో కాకుండా మిగతా గ్రామాల్లో రాని వారిని ఉసిగొలిపి ధర్నాలు, నిరసనలు,చేపించి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే విధంగా ప్రయత్నించిన పార్టీనే నేడు అధికారంలో ఉంది కాద.! మరి ఎందుకు ఇప్పుడు ఇస్తలేరనేది ఆత్మవిమర్శ చేసుకోవాలి దళిత సమాజం.

నాడు దళిత బంధుపై నిరసనను, ధర్నాలు, చేయించిన మేధావులు,చేసిన నేతలు నేడు మౌనం వహిస్తున్నారు ఎందుకో..? ఇప్పటికైనా దళితులు మేల్కోండి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న అంబేద్కర్ అభయహస్తం రూ.12 లక్షల ఆర్థిక సహాయం పై యుద్ధానికి సిద్ధం కండి. ప్రతి నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలను నిలదీయండి. కేసిఆర్ ఇచ్చే రూ. 10 లక్షలు కాదు, మీరు రూ.12 లక్షలు ఇస్తానని రెండున్నర సంవత్సరాలైన సప్పుడు చేస్తలేరేంటి అని గ్రామాల్లో పర్యటిస్తుంటే ఎదిరించి ప్రశ్నించండి. మన హక్కులను మనమే కాపాడుకోవాలె, మనకు రావాల్సిన వాటాను మన దళితులకు అందే వరకు పోరాడాలె,మన బ్రతుకులను మనమే మార్చుకోవాలె. దళిత సోదరులారా ఇకనైనా మేల్కొనండి. కొందరు కొన్ని రాజకీయ పార్టీలకు మద్దతుగా ఉంటారు దళిత సంఘాల నాయకులు వారి మాటలను కూడా పక్కనపెట్టి మన దళిత వాడల్లో,కుటుంబాల్లో చైతన్యం నింపి మనం ఆత్మగౌరవంతో, జీవించేందుకు దోహదపడే ప్రతి ప్రభుత్వ పథకాన్ని హక్కుగానే పొందాలే.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తే రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి లను ఓడించి బిఆర్ఎస్ పార్టీకి కేసిఆర్ నాయకత్వానికి పట్టం కట్టండి. అన్నం ఉడికిందా లేదా అని చూడడానికి ఒక మెతుకు చూస్తే సరిపోతుంది, కాబట్టి దళితులకు మేలు చేయాలనే సంకల్పం ఉంటే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయకపోవడన్ని మనం అర్థం చేసుకోవాలి. కాబట్టి మన దళిత కుటుంబాలకు, అణగారిన వర్గాలకు మేలు చేసే వారికి సంపూర్ణ మద్దతుగా నిలుద్దాం.!! మన జీవితాలను, మన బ్రతుకులను మార్చుకుందాం, ఆత్మగౌరవంతో జీవిద్దాం.

**జై తెలంగాణ,జై భీమ్.**


**గుండమల్ల సతీష్ కుమార్.**

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 2-5-2026


# కార్మికుల హక్కులను హరిస్తున్న బిజెపి

## నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై మేడే స్ఫూర్తితో పోరాడుదాం

## తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా పిలుపు




**భూదాన్ పోచంపల్లి, మే 01(క్రైమ్ మిర్రర్):** కార్పోరేట్ కంపెనీల యజమానులకు కార్మికుల శ్రమను దోచి పెట్టడానికి బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను అరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. మేడే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. శుక్రవారం పోచంపల్లిలో 140 వ మేడే ఉత్సవాల్లో భాగంగా సిఐటియు పోచంపల్లి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించిన అందరం నిర్వహించిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ 1986 సంవత్సరంలో 20 గంటల పని దినానికి వ్యతిరేకంగా 8 గంటల పని కోసం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే 8 గంటల పనితో పాటు, కార్మికులకు సంబంధించిన అనేక హక్కులు, చట్టాలు కల్పించబడ్డాయని అన్నారు. ఆస్ఫూర్తినే నేడు ప్రపంచవ్యాప్తంగా మే 1న మేడే కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి అధికారం చేపట్టిన తర్వాత పెట్టుబడుదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి 12 గంటల పనిని ముందుకు తెస్తున్నారని విమర్శించారు. మరోపక్క నాలుగు లేబర్ కోడ్స్, విబి- జి రామ్ జీ చట్టము, విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు తెచ్చి కార్మికుల, కర్షకుల, వ్యవసాయ కూలీల, పేద ప్రజల బ్రతుకులతో చెలగాటమాడుతున్నారని ఉన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని సూచించారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో ఉద్యమించినప్పుడే మన హక్కులు కాపాడబడతాయని తెలిపారు. నూతన ఆర్థిక విధానాలు వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేస్తూ ఉన్న కాస్త ఉద్యోగాలను కూడా లేకుండా చేస్తున్నారని విమర్శించిన. బిజెపి పాలనలో పేదోళ్లు మరింత పేదోళ్లుగా, ధనికులు మరింత ధనికులుగా మారుకున్నారని విమర్శించారు. గ్రామీణ స్థాయిలో కూడా నయా ధనిక వర్గం పుట్టుకొచ్చి గ్రామీణ పేదలను దోపిడీ చేస్తున్నారని ఉన్నారు. శ్రామిక వర్గం కార్మిక, కర్షక ఐక్యతతో శ్రామిక వర్గ రాజ్యాధికారం కోసం, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సభా కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బాక జగన్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బుగ్గ లక్ష్మయ్య, నెల్లికంటి జంగయ్య, కోట అశోక్, నోముల కృష్ణారెడ్డి, పోన్నమోని కృష్ణ, పుష్పలత నాయకులు చుక్క రజినీకాంత్ రమేష్ వివిధ యూనియన్లకు సంబంధించిన వారు తదితరులు పాల్గొన్నారు.

## డిండి శ్రీనివాసులుకు శ్రామిక శక్తి పురస్కారం

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న డిండి శ్రీనివాసులుకు ప్రతిష్టాత్మకమైన శ్రామిక శక్తి అవార్డు లభించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆనంద్‌బాగ్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూనే, ఐఎన్‌టీయూసీ డివిజన్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యల పరిష్కారంలో డిండి శ్రీనివాసులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ చేతుల మీదుగా శ్రీనివాసులు ఈ అవార్డును స్వీకరించారు. వృత్తి పట్ల నిబద్ధతతో పాటు కార్మిక సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రీనివాసులుకు అవార్డు రావడం పట్ల సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రీజినల్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావుతో పాటు పలువురు కార్మిక సంఘాల నేతలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.






## మేడే సందర్భంగా సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో, ఏల్వర్తి ఆయా ఏం పార్వతమ్మ కి శంకర్పల్లి సెక్టర్ అధ్యక్షురాలు రాధ ఘనంగా సన్మానించారు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** ఎల్వర్తి అంగన్వాడి కేంద్రంలో ఎమ్ పార్వతమ్మ ఆయాగా గత ముప్పై ఐదు సంవత్సరాలుగా సేవలందించిన ఆమె, 2026 ఏప్రిల్ 30న తన విధుల నుండి పదవీ విరమణ చేశారు. ఈ కాలంలో ఆమె ఎంతో నిబద్ధతతో, కష్టపడి పని చేసి, అంగన్వాడి పిల్లలకు ఒక తల్లిలా సేవలందించారు. ప్రత్యేకంగా గత ఐదు సంవత్సరాలుగా టీచర్ లేకపోయినప్పటికీ, ఆమె తనపై ఉన్న బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, ఎటువంటి ఫిర్యాదులు రాకుండా కేంద్రాన్ని చక్కగా నడిపించారు. పిల్లల సంరక్షణ, పోషణ, మరియు శ్రేయస్సు కోసం ఆమె చేసిన కృషి అభినందనీయం. మేడే సందర్భంగా సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో, శంకర్పల్లి సెక్టర్ అధ్యక్షురాలు రాధ ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఈ సత్కారం నిలిచిపోతుంది. ఆమె చేసిన సేవలు సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయి. ఆమెకు ఆరోగ్యంతో కూడిన సుఖశాంతుల జీవితాన్ని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# విద్యుత్ కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## మేడే వేడుకల్లో 1104 యూనియన్ జిల్లా అదనపు కార్యదర్శి పూజ సురేష్

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: తెలంగాణలో విద్యుత్ కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని సంవత్సరాల తరబడి ఇదే శాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన విద్యుత్ కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 1104 యూనియన్ జిల్లా అదనపు కార్యదర్శి పూజ సురేష్ శుక్రవారం కోరారు. మండల పరిధిలోని పిండిప్రోలు సబ్‌స్టేషన్ వద్ద మేడే సందర్భంగా నూతన 1104 కార్మికుల శిలాఫలకాన్ని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్ల సీతారామయ్య ఆవిష్కరించగా మేడే జెండాను 1104 జిల్లా అదనపు కార్యదర్శి పూజ సురేష్ ఆవిష్కరించారు అనంతరం జరిగిన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం అమెరికాలోని చికాగో నగరంలో 1886లో కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టగా ఆ ఉద్యమంలో వేలాదిమంది కార్మికులు తమ రక్తాన్ని చిందించి ఎందరో కార్మికులు ప్రాణ త్యాగం చేసి హక్కులు సాధించడం ద్వారా కార్మిక హక్కులు సంక్షేమం సమాన వేతనాలు పని గంటల నియంత్రణ అమల్లోకి వచ్చాయని ఆయన అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అన్న నినాదంతో ప్రతి సంవత్సరం మే మొదటి రోజున కార్మికులు మేడే జరుపుతున్నారని



ఆయన అన్నారు. కానీ భారతదేశంలో ఇప్పటికీ పాలక ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని విద్యుత్ సంస్థల పురోగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని విద్యుత్ కార్మికులకు సమయపాలన లేకుండా 24 గంటలు విధి నిర్వహణలో ఉంటూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. 30 సంవత్సరాలు విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కార్మికులకు కనీసం పెన్షన్ అమలు చేయకపోవడం దారుణమని స్వరాష్ట్రం కోసం విద్యుత్ కార్మికులు కూడా ఎన్నో ఉద్యమాలు చేశారని స్వరాష్ట్రం సాధించుకున్న తెలంగాణలో కూడా విద్యుత్ కార్మికుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని ఆయన అన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డివిజన్ ట్రెజరర్ కె. శ్రీధర్ ఖమ్మం రూరల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్. జాకీర్ షరీఫ్ ఖమ్మం రూరల్ డివిజన్ అదనపు కార్యదర్శి కనగాల. కృష్ణమూర్తి తిరుమలాయపాలెం సెక్షన్ స్టాఫ్ ఉండేటి.రవి గడ్డి కొప్పుల.రాములు యడ్ల.ప్రభాకర్ కొంగర. నాగేశ్వరరావు పరికపల్లి.నరేష్ మరియు 1104 యూనియన్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సనాతన కాలం నాటి కృష్ణా గిరి పాదాల గుట్ట చుట్టూ గిరి ప్రధక్షణ..

### వ్యాస పౌర్ణమి ప్రత్యేక పూజాలందుకున్న శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం...

### గుబ్బడి పాత్తేపురం భక్తులలో ఆనందం...



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** పవిత్రమైన వ్యాస పౌర్ణమి సందర్భంగా వికారాబాద్ జిల్లా, నావపేట్ మండలం, గుబ్బడి పాత్తేపురం లోని శ్రీ రాధా కృష్ణా ఆలయం లో శుక్రవారం నాడు నాని పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణం లో గోమాత పూజ అనంతరం చందిప్ప మరకత శివ లింగ నామకరణ భక్తుడు, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రధక్షణకు శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులు, చిన్నారులు, జై రాధా కృష్ణా, జై శ్రీరామ్, జై గోమాత అంటూ కాషాయం జండాలు పట్టుకొని గుట్ట చుట్టూ 5 గిరి ప్రధాక్షణలు చేశారు. అలాగే కృష్ణా గిరి పాదాల గుట్టపై ఎక్కి పూజలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు విశ్వనాథం టీచర్, నరేష్ కుమార్, కార్తీక్, నర్సింలు గౌడ్, లక్ష్మాన్, వీఆర్వో వెంకటయ్యలు హిందూ దర్మం పై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు రామ లక్ష్మయ్య, భూపతి రెడ్డి, జంగయ్య ముదిరాజ్, నీలా జంగయ్య, శ్రీశైలం గౌడ్, రాజు, వెంకటేష్ గౌడ్, సుధాకర్, హరి, చరణ్, నర్సింహా రెడ్డి, వెంకటేష్, వైభవ్, ప్రసన్న, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం దాత కటికె సతీష్ రూ 5000 ఇచ్చినందుకు శాలువతో సన్మానం చేశారు. అనంతరం అన్నదానం జరిగింది. సనాతన దర్మం, పురాతన ఆలయాల వైభవాన్ని నేటి తరం సమాజానికి చూపాలన్న ఆశయం తో చంద్దిప్ప మరకత శివలింగ నామకరణ భక్తుడు, ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, కోటిదిపోత్సవ రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహిత శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ ఈ ఆలయానికి కూడ కర్త, కర్మా శ్రీకారకుడని భక్తులు అభినందిస్తున్నారు. గత నెల మార్చ్ 24, 25 తేదీలో ఈ రాధా కృష్ణుల ఆలయ స్థాపన జరిగిన విషయం అందరికి తెలిసిందే

## కోల్ బెల్ట్ అభివృద్ధికి కార్మికులే బలం

### బొగ్గు గని కార్మికుల కృషితోనే పట్టణ పురోగతి: డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి



**రామకృష్ణాపూర్, మే 1 (క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్ పట్టణంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలోని సింగరేణి కార్మిక విగ్రహానికి డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధి మొత్తం కార్మిక శక్తిపైనే ఆధారపడి ఉందన్నారు. రామకృష్ణాపూర్ ప్రాంతం కోల్ బెల్ట్ పట్టణంగా ఎదిగి మున్సిపాలిటీగా మారడం వెనుక బొగ్గు గని కార్మికుల కృషే కారణమని పేర్కొన్నారు. కార్మికుల శక్తిని చాటే విధంగా మే డే వేడుకలను పండుగలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, సాగర్ రెడ్డి, కౌన్సిలర్ కూతురు ప్రభాకర్, గోపు రాజం, మెట్ట సుధాకర్, నక్క శ్రీను, వెంకటేష్, బత్తుల శ్రీను, నేరెళ్ల చంద్రయ్య, బుర్కాల విక్రమ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పిల్లల మెరుగైన జీవనానికి ప్రభుత్వం కృషి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, మే 1 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలో పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ జన్యుపరమైన లోపాలు,వ్యాధులు, ఎదుగుదల సమస్యలను తొందరగా గుర్తించి చికిత్స అందించే చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగమైన రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద శుక్రవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన 'బాల భరోసా' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి 18 ఏళ్ల వరకు పిల్లల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వ్యాక్సినేషన్ సహా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను పరిశీలిస్తూ లోపాలు ఉన్నవారికి తక్షణమే వైద్యం, పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళ, శిశు ప్రత్యేక వారం నిర్వహిస్తూ అవసరమైన వైద్య పరీక్షలు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో వైద్య సదుపాయాల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని, కొత్త ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం తుదిదశలో ఉందని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులు కొనసాగుతున్నాయని వివరించారు.జిల్లాలోని 974 అంగన్వాడీ కేంద్రాల్లో ఆర్‌బీఎస్‌కే బృందాలు సుమారు 38,700 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి 21 మందిని ప్రత్యేక చికిత్స కోసం గుర్తించాయని తెలిపారు. 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేడే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, మే 01 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు చీరలు పంపిణీ చేసి శాలువలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీచేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్న బీజేపీ మోడీ

**మేడే స్ఫూర్తితో పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి**

**సీపీఐ జిల్లా సమితి సభ్యులు చింతల.రమేష్ పిలుపు**

**రఘునాథపాలెం మండలంలో సీపీఐ ఏ.ఐ.టియు.సి ఆధ్వర్యంలో ఘనంగా 141వ మేడే ఉత్సవాలు.**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, బీజేపీ కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల శ్రమను దోపిడికి పాల్పడుతుందని,మేడే స్ఫూర్తితో నేడు కేంద్రంలో మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని పాలకులు అవలంబిస్తున్న కార్మిక వర్గానికి వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. నేడు 141వ మేడే సందర్భంగా రఘునాదపాలెం మండలం చిమ్మపూడి పాపటపల్లి గ్రామాలలో సీపీఐ, ఏ.ఐ.టియు.సి అధ్వర్యంలో సీపీఐ, ఏ.ఐ.టియు.సి స్తూపాల వద్ద ఎర్రజెండా ఆవిష్కరిస్తూ,అమరవీరులకు ఘన నివాళి అర్పిస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో చింతల.రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మేడే కేవలం ఎర్రజెండా ఎగరవేసే పోరాడే వారిదే అన్ని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, బీజేపీ కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల శ్రమను దోపిడికి పాల్పడుతుందని,మేడే స్ఫూర్తితో నేడు కేంద్రంలో మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని పాలకులు అవలంబిస్తున్న కార్మిక వర్గానికి వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటేరు.నర్సిరెడ్డి ఉప సర్పంచ్ జూల.వెంకటేశ్వర్లు సీపీఐ సీనియర్ నాయకులు ప్రొద్దుటూరి.వెంకటరెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల.సత్యనారాయణ,వార్డు మెంబర్ విష్ణుమూర్తి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పోతశీ.సీతారాములు ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రజా కళాకారుడు గొర్రె సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు రెళ్ళా కృష్ణారెడ్డి కణతల.కృష్ణ రాచర్ల లక్ష్మీనారాయణ రెమల్లె జైపాల్ చంద్రమ్మ పావురాల రాములు మల్లెంపాటి రమేష్ కాలంగి పెద్ద పిచ్చయ్య పంగిడి వెంకన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జావిద్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం కాంగ్రెస్ నాయకుడు ఎస్ డి జావిద్ కుటుంబాన్ని శుక్రవారం జావిద్ స్వగృహం రెడ్ హిల్స్ నందు పరామర్శించిన బాలాజీ నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఆదివాసి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కిరణ్ మూగ బాసవా నేషనల్ జనరల్ సెక్రెటరీ ఆఫ్ ఆర్ జి పి ఆర్ ఎస్ స్టేట్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ నాగు బండి రాంబాబు ఖమ్మం సిటీ ప్రెసిడెంట్ నాగశీర్ల దీపక్ చౌదరి డిస్టిక్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొబ్బల సౌజన్య డిస్టిక్ కాంగ్రెస్ లీడర్ బాలాజీ నాయక్ మైనార్టీ సెక్రటరీ బాబా అరుణ్ రబ్బాని డిస్టిక్ సెక్రెటరీ ముక్కర అలీ ఖాన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చనిపోయిన జావీద్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకోవాలని వారి కుటుంబానికి తగిన పదవి ఇచ్చి న్యాయం చేయాలన్నారు

## కార్మికుల రక్తంతో ఎరుపెక్కిన ఎర్ర జెండా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్దాం సీపీఐఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం సీపీఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు


**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలో సిపిఐఎం ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రం వేదుళ్ళచెరువు పిండిప్రోలు కాకరవాయి జూపెడ బచ్చోడు బంధంపల్లి తాళ్లచెరువు దమ్మాయిగూడెం మేడిద పల్లి జల్లెపల్లి హస్నాబాద్ గ్రామాల్లో పెద్ద ఎత్తున మేడే దినోత్సవం నిర్వహించడం జరిగింది . మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంపై సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఎర్రజెండాను ఎగరవేయడం జరిగింది అనంతరం శ్రీను మాట్లాడుతూ పనిగంటలు తగ్గించాలని ఆరోజు కార్మికులు అమెరికా నగరం చికాగో పట్నంలో మార్కెట్లో వేలాదిమంది కార్మికులు ప్రదర్శన నిర్మిస్తా ఉంటే ఆ రోజున పెట్టుబడుదారులు పోలీసు మూకలు కార్మికులపై కాల్పులు జరపడం జరిగింది . ఆ యొక్క కాల్పుల్లో నలుగురు కార్మికులు చనిపోతారు కార్మికులు రక్తం లో మడుగులో పడ్డ సందర్భంగా అక్కడున్న కార్మికులు తెల్లటి తెల్లటి గుడ్డను తీసి రక్తంలో ముంచి ఎత్తిన జెండా ఎర్ర జెండా ఆ రోజు నుంచి ఈరోజు వరకు ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు అని చెప్పి ఎర్రజెండా పక్షాన కార్మికులు విరోచితంగా పోరాడుతున్నారని, ఆరోజు జరిపిన పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధిస్తే ఈరోజు కేంద్ర ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి ఈరోజు కార్మిక హక్కులను కాలరాస్తున్నారు అని వాటికి వ్యతిరేకంగా కార్మికు లోకం పెద్ద ఎత్తున పోరాడాలని అని పిలుపునిచ్చారు అనంతరం గ్రామాలలో కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు కొలిచలం స్వామి నెరుసుల వెంకటేష్ పుట్టల గురవయ్య వేగునాటి



మంగతాయి పులకని వెంకట్ నరసయ్య అంగిరేకుల నరసయ్య కోట ఉపేందర్ రెడ్డి కొత్తపల్లి వెంకన్న నాగన్న గుండాల వెంకన్న కృష్ణారెడ్డి సిద్దుల వెంకన్న బింగి రమేష్ గుండమల్ల ఉపేందర్ వెంకన్న గొర్రపాటి నాగన్న ధర్మచారి పల్లి రమేష్ వర్షపు వీరన్న తంగేళ్ల రమేష్ పూలపొంగ ముత్తయ్య ఎస్కే ఫతేహమ్మద్ మాచర్ల రాజశేఖర్ బండారు సైదులు చామకూరి కోటయ్య ప్రమీల చిగురుపాటి ఉపేందర్ కొత్తపల్లి దామోదర్ రెడ్డి పప్పుల ప్రసాద్ దొడ్డ లింగస్వామి 14 సుధాకరరావు కొమ్ము నాగేశ్వరరావు నర్సుల నాగరాజ్ కొమ్ము వెంకన్న ఆరంపుల నాగులు దొండేటి నిర్మల్ రావ్ వేగనాటి వెంకట్రావు సర్పంచులు అరేంపుల వినోద కామల్ల సువార్త ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జిబిఎం రెస్టారెంట్ యజమాని గాయాల బాలకృష్ణ వివాహానికి శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, అస్మిత చంద్రకాంత్ రెడ్డి, కోడెల లలిత గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## లేబర్ కోడ్లను రద్దు వరకు పోరాటం ఆగదు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మేడే ఉత్సవాలను ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎడవల్లి, ఎర్ర పహాడ్, లింగంపల్లి,వెంకేపల్లి, లింగంపల్లి, నూతనకల్ గ్రామాలలో భవన ఇతర నిర్మాణ కార్మికులు,మిషన్ భగీరథ కార్మికులు, హమాలీ కార్మికులు ఐఎఫ్టియు జెండాలను ఎగరవేసి చికాగో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడారు. నాడు చికాగో అమరవీరులు 8 గంటల పని దినాల కోసం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికుల కట్టు బానిస నుండి విముక్తి కావాలని పోరాటాలు చేసి చట్టాలను సాధిస్తే నేడు మోడీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కుతూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను వారికి అనుకూలంగా మారుస్తున్నారని, కార్మిక వర్గానికి ఇది శాపంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి చికాగో అమరవీరుల స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నక్క ఎల్లయ్య, నాయకులు శ్రీనివాస్, బాలకృష్ణ, మరికంటి సుదర్శన్, ఇరుగు నారాయణ ,సూరారపు లక్ష్మణ్, పెయింటర్స్ యూనియన్ నాయకులు సతీష్, గంగాధరి శ్రీనివాస్, నాగరాజు, హమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, మరికంటి సైదులు, సంజీవ, వీరబాబు, గంగరాజు, మధు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్ రమేష్ భక్తుల హరికృష్ణ కూసుప్పలయ్య, గోపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆతక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# గ్రామీణ నిరుపేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం: డాక్టర్ సుప్రియ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను అందించడమే తన లక్ష్యమని డాక్టర్ సుప్రియ అన్నారు. మహబూబ్నగర్ ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల నుండి ఆమె వైద్య వృత్తిలో ఎంబీబీఎస్ పట్టాను పొందారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల డీన్ డీన్ కనకరాజు కనకరాజు చేతుల మీదుగా ఆమె మెడికల్ గ్రాడ్యుయేషన్ లో అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కాన్వకేషన్ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల ఫౌండర్స్ రామ్ రెడ్డి, వెంకట్రెడ్డి, కేజే రెడ్డి , కృష్ణారెడ్డి, సూపరిండెంట్ హరి ప్రసాద్ రెడ్డి,డీన్ కెపి జోషి , చైర్మన్ కనకరాజు, ప్రొఫెసర్ ఎంవిరెడ్డి. మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యంగా వైద్యులు సేవలు కొనసాగించాలని వారు పేర్కొన్నారు. డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ చినతనం నుండే తనకు డాక్టర్ కావాలని కోరిక ఉండేదని తాను అనునిత్యం పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ సుప్రియ అన్నారు. తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులు కే వెంకటయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అయిన తన తల్లి అలివేలు కు మంచి పేరు తీసుకువచ్చేలా వైద్య సేవలను కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సీనియర్స్ సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్, అంజన తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్






**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో స్కూలు నుండి కాలేజీ దాకా అన్ని ఒకే గొడుగు కింద చదువులు ఉండాలని, గ్రామీణ ప్రాంతాలలో పట్టణ స్థాయి వసతులతో చదువులు అందించాలని ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 13 తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత మండలం వంగూరులో రెండు స్కూళ్లు నిర్మాణంలో ఉన్నాయి. వంగూరులో ఒకటి, రెండవది ఇదే మండలం పోల్కంపల్లిలో నిర్మాణం జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ డాక్టర్ అకునూరి మురళితో కలిసి ప్రత్యక్షంగా పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా కమీషన్ చైర్మన్ మురళీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా పట్టణ స్థాయి విద్యాప్రమాణాలతో కూడిన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రథమంగా నెలకొల్పుతున్న ఈ పాఠశాలల పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి : మీజ నెల్లికంటి సత్యం

## మునుగోడులో ఘనంగా మేడే వేడుకలు

## బారి ర్యాలీ నిర్వహించిన కార్మికులు





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల వ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మేడే' స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యి సీపీఐ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని.ఎగురవేషారు,అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**చారిత్రాత్మక పోరాటాల ఫలితం ఈ హక్కులు**

"8 గంటల పనిదినం కోసం, బానిసత్వ విముక్తి కోసం, పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నాడు బ్రిటిష్ కాలంలో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు.కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి, శ్రామికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు కుట్ర చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ.. సామాన్యులపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని మోపుతూ పేద, మధ్యతరగతి వర్గాల పొట్ట కొడుతోందని విమర్శించారు. కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు, సమాజంలో చిచ్చుపెట్టే మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు పోరాడాలని పిలుపు నిచ్చారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ,సామాజిక మార్పు కోసం, శ్రామిక లోకపు హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి. చాపల శ్రీను,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగూరి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య కార్యదర్శి మాధగోని సత్యమ్మ ,ఏఐటీయూసీ. మండల కార్యదర్శి బెల్లం శివయ్య, దుబ్బ వెంకన్న,ఈద రాములు, బొళ్ళ సైదులు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు. ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు ,వివిధ కార్మిక సంఘాల నాయకులు, వివిధ రంగాల కార్మికులు, సీపీఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ అనేది సర్వసాధారణమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గత నెల 30న పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్యుడు వీరమల్ల వెంకటస్వామి శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కెసిఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పదవి విరమణ పొందిన కంటి వైద్యుడు వీరమల్ల వెంకటస్వామికు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,కొల్లోజు రాజేష్ కుమార్,అస్మిత చంద్రకాంత్ రెడ్డి,కోడెల లలిత గణేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస శేఖర్,పురం హరీష్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# జగన్ డ్యాన్స్ స్టూడియో లో వేసవి శిక్షణా శిబిరం

**దేవరకొండ టౌన్ మే 01 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** విద్యార్థులు చదువుతో పాటు లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని దేవరకొండ సీ ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జగన్ డ్యాన్స్ స్టూడియోలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్టూడియోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెలవుల్లో పిల్లలు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా తమలోని ప్రతిభకు పదును పెట్టుకోవాలని సూచించారు. డ్యాన్స్, వంటి అంశాలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. స్టూడియోలో వెస్ట్రన్, ఫోక్, జుంబా, దండియా వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సింహులు, ఆర్.కె. సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్నా రామకృష్ణ, జర్నలిస్ట్ ముషీని అంజి, కరాటే మాస్టర్ శ్రీను, కౌన్సిలర్ సాయి, డ్యాన్స్ మాస్టర్ క్రాంతి, గుండాల వెంకట్ యాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# ఉపాధి హామీ పనుల పరిశీలన

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ఎర్రపహాడ్ లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని,కార్మికుల హాజరు నమోదు విధానాన్ని ఆమె సమీక్షించారు. పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.కూలీలకు అందుతున్న వేతనాలు, సౌకర్యాలపై కూడా ఆమె వివరాలు తెలుసుకున్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాల్సిందిగా తెలిపారు. అలాగే పనుల ప్రదేశాల్లో తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఈనాటి కార్యక్రమంలో ఏపీఓ మామిడి శ్రీరాములు,ఈసీ, డిఆర్పి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# శ్వాస మీద ధ్యాస పడితే సంపూర్ణ ఆరోగ్యం మీ సొంతం

## రచయిత మారెళ్ళ రవి శాస్త్రి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** శ్వాస మీద వ్యాస పెడితే పరిపూర్ణమైన ఆరోగ్యం మీ సొంతం అవుతుందని "శ్వాస" పుస్తక రచయిత మారెళ్ళ రవి శాస్త్రి అన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో శు క్రవారం నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సాయంత్రం 5 గంటల నుంచి తెల్లవారుజాము వరకు కొనసాగిన ధ్యాన కార్యక్రమాలలో వెయ్యి మందికి పైగా ధ్యానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో "శ్వాస" పుస్తక రచయిత మారెళ్ళ రవి శాస్త్రి పాల్గొని, శ్వాసను గమనించడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవచ్చో వివరించారు. ధ్యానం ద్వారా మానసిక శక్తి పెరుగుదల, ఆత్మశాంతి సాధన వంటి అంశాలపై ఆయన విశదీకరించారు. ఈ జ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలో ట్రస్ట్ సభ్యులు రాజశేఖర్, ధూళిపూడి, లక్ష్మీ, డాక్టర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి ఇంగ్లీష్ మీడియం మండల టాపర్ల ను సన్మానించిన జిల్లా విద్యాధికారి





క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులు పరీక్ష 0ఫలితాలలో మండల టాపర్లుగా నిలిచిన ఆర్,అక్షయ,ఆర్ ఉష, బి త్రినాస్తి,భాను శంకర్,తోట కీర్తన తదితర విద్యార్థులను శుక్రవారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందిస్తున్నానని విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ తవటం నరహరి,భీమిడి యాదిరెడ్డి కొంతం బిక్షపతి,పడమటి మురలీధర్ రెడ్డి, పాలకూర వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి ఇంగ్లీష్ మీడియం మండల టాపర్ల ను సన్మానించిన జిల్లా విద్యాధికారి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులు పరీక్ష 0ఫలితాలలో మండల టాపర్లుగా నిలిచిన ఆర్,అక్షయ,ఆర్ ఉష, బి త్రినాస్తి,భాను శంకర్,తోట కీర్తన తదితర విద్యార్థులను శుక్రవారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందిస్తున్నానని విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ తవటం నరహరి,భీమిడి యాదిరెడ్డి కొంతం బిక్షపతి,పడమటి మురలీధర్ రెడ్డి, పాలకూర వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుడి కల్యాణం

## భారీగా తరలివచ్చిన భక్తులు.. ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రెండో యాదగిరి గుట్ట, పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగింది.బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి పర్యవేక్షణలో శుక్రవారం ప్రత్యేక పూజల అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల ( మల్లూరు ) లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిచి శ్రీ లక్ష్మీనృసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాల నడుమ కళ్యాణ కార్యక్రమం ప్రారంభించి మధ్యాహ్నం 12.02 గంటలకు అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో శ్రీ లక్ష్మీనృసింహస్వామికి పాణిగ్రహణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాంగల్య ధారణ ముత్యాల తలంబ్రాలతో కార్యక్రమం నిర్వహించారు.



**భారీగా తరలివచ్చిన భక్తులు**

ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి, కళ్యాణోత్సవానికి, హాజరయ్యేందుకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కళ్యాణోత్సవం వైభవం అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తిరుకళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలతో స్వామివారు దర్శనమిచ్చారు. స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు తమ మొక్కులు తీర్చుకుని, దైవ అనుగ్రహం పొందారు. స్వామివారి దివ్య మంగళ హారతి కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. భక్తులకు విస్తృత ఏర్పాట్లు ఈ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉచిత అన్నసత్రాలు, మజ్జిగ పంపిణి,భోజన వసతి ఏర్పాట్లు కల్పించారు. తాగునీరు, శుచిత్వం, క్యూలైన్ల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు సత్రాలలో విశ్రాంతి వసతులు కల్పించారు. భద్రత కోసం పోలీసు బందోబస్తు కూడా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.

**ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క**

శ్రీ హేమాచల లక్ష్మీ నృరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవగా దేవస్థానం ఈవో వీరస్వామి,ఆలయ అర్చక సిబ్బంది మేళతాళాల నడుమ పూర్వకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలతో పాటు పట్టు వస్త్రాలను అందజేశారు, ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం అనంతరం స్వామి వారి చరిత్ర, విశిష్టతను వివరించి శేష వస్త్రాలను, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ఏటూరునాగారం ఐటిడిఏ.పి ఓ లెనిన్ వత్సల్ ,జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , ములుగు ఆర్డీవో వెంకటేష్ , ఏ ఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్ ,రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, తహసీల్దార్ తోట రవీందర్,ఎంపిడివో బద్రు నాయక్ మరియు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనం బోల్తా..

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న అదుపుతప్పి బోల్తా పడి వాహనంలోని రేషన్ బియ్యం రోడ్డు పాలు కావడంతో అక్రమ రేషన్ బియ్యం దందా బట్టబయలు అయిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చెరుకూరు గేట్ వద్ద శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారిపై పెద్దాపూర్ రెవెన్యూ శివారులో రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. హైదరాబాద్ కు చెందిన బోయ అనిల్ తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు మినీ గూడ్స్ వాహనంలో కల్వకుర్తి వైపు తరలిస్తుండగా ప్రమాదవశాత్తు చెరుకూరు గేట్ శివారులో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో రేషన్ బియ్యం బయటపడడంతో గ్రామస్తులు 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీస్ స్టేషన్ కి బియ్యం తరలించారు. ఈ మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.






# బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మే 01,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లో బి.ఆర్.టి యు ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కార్మిక సంఘ నాయకులు జువ్వి శివకుమార్ ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మండల నాయకులు సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్,బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సుర్వి మల్లేశంగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ కానుగు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, రాజారత్నం, ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు కురుమ, మాజీ సర్పంచ్ ఆల్మస్ పేట క్రిష్ణ, మాజీ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం గౌడ్,నాయకులు తుర్పునూరి మల్లేష్ గౌడ్, ఎండీ అత్తార్ పాషా,ముర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం మండల కేంద్రంలో మేడే వేడుకలు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీడీ కార్మికుల కళానిలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కార్మికుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని,శ్రమకు తగిన గౌరవం దక్కాలని,బీడీ కార్మికుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.హక్కుల సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావం సేవలకు చిరస్థాయి గుర్తింపు

## కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** విధి నిర్వహణలో ప్రదర్శించే అంకితభావం సమాజంలో చిరస్థాయిలో కీర్తింపబడుతాయని కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారు ఆకాంక్షించారు. నాగర్ కర్నూల్ జిల్లా పాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆప్తాలమిక్ అధికారి వీరమల్ల వెంకటస్వామి శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరై వీరమల్ల వెంకటస్వామి ని శాలువాతో సత్కరించారు. అనుద్రం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# హాకీ శిక్షణా శిబిరం ప్రారంభం



**చిట్యాల క్రైమ్ మిర్రర్** నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం నల్గొండ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ వేసవి శిక్షణ శిబిరం శిక్షకుడు గంగాపురం రాము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సాగర్ల భాను శ్రీ బిక్షం, మరియు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ వాడపల్లి రవీందర్ హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యం కలిగిస్తాయ ని తప్పకుండా ఆటలు ఆడడం వల్ల శరీర ఆరోగ్యం, నియంత్రిస్తుందని తెలిపారు క్రీడలు ఆడడం వల్ల శరీరంలో క్యాలరీల శక్తి వినియోగించుకోవడంతో ఎటువంటి అనారోగ్యం పాలు కాకుండా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల శరీరంలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గిస్తాయని ఏకాగ్రత , జ్ఞాన శక్తి మెరుగుపడతాయని తెలిపారు క్రీడల వల్ల నిరంతరం లక్ష్యం వైపు పైనుంచి పట్టుదల ప్రతి ఒక్క విద్యార్థులు పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొలగోని స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్, చిట్యాల మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, వార్డు సభ్యులు జనపాల శ్రీను, మందుగుల పార్వతమ్మ, మెడబోయిన స్వాతి శ్రీనివాస్, కురుపాటి లింగయ్య, మర్రి రమేష్, బోయ స్వామి, ఉయ్యాల మల్లేష్, జాంగిర్, వ్యాయామ ఉపాధ్యాయులు కొండా పరమేష్, ఎలుగు చంద్రశేఖర్, సాగర్ల లింగస్వామి, సీనియర్ క్రీడాకారులు రాచమల్ల శ్రీను, హరి ప్రసాద్, బొడ్డు శ్రీను , విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు




# బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మే 01,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లో బి.ఆర్.టి యు ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కార్మిక సంఘ నాయకులు జువ్వి శివకుమార్ ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మండల నాయకులు సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్,బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సుర్వి మల్లేశంగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ కానుగు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, రాజారత్నం, ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు కురుమ, మాజీ సర్పంచ్ ఆల్మస్ పేట క్రిష్ణ, మాజీ దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం గౌడ్,నాయకులు తుర్పునూరి మల్లేష్ గౌడ్, ఎండీ అత్తార్ పాషా,ముర్షద్ తదితరులు పాల్గొన్నారు.


# కార్మికుల హక్కులను గుర్తించిన రోజు మేడే

## మేడే అమెరికాలో ప్రారంభమై ప్రపంచవ్యాప్తంగా జరుగుతుండడం కార్మికులందరికీ గర్వకారణం

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచ కార్మికుల పండుగ రోజు మేడే అని కార్మికుల హక్కులను గుర్తించిన రోజు కాబట్టే మేడేను ప్రపంచ కార్మికులందరూ జరుపుకుంటున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పలుచోట్ల ఆయన స్థానిక నాయకులతో కలిసి ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పార్టీ నాయకుడు లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు అక్కడ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును రమేష్ ప్రారంభించారు. ఏ క్యాంపులో అధిక సంఖ్యలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. సుమారు 100 మంది జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు చీరలను రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మూసాపేటలో ఐఎన్టీయూసీ నాయకుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమేష్ పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను గౌరవించి వారి హక్కులను చట్టం రూపంలో అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని, వారికి అన్నివేళలా అండదండలుగా ఉంటుందన్నారు. ముందుగా మే డే ఉత్సవాలు అమెరికాలో ప్రారంభమైనా నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుండడం కార్మికులందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గంధం రాజు ,దినేష్ కుమార్, రంగమోహన్, రాఘవేందర్, సతీష్ , నరసింహ, మస్తాన్ రెడ్డి, కనకయ్య, సుంకన్న, మొఇజ్ , వేణు,భారతి, రేష్మ, అమర్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం

**నేరెడుచర్లలో ఘనంగా మేడే వేడుకలు**

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైకులతో భారీ ర్యాలీ**

**44 కార్మిక చట్టాలను కొనసాగించాలి.**

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**క్రైమ్ మిర్రర్ నేరేడుచర్ల :** మేడే అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం సూచించిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.141వ మేడే ఉత్సవాలను సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో గ్రామగ్రామాన, కార్మిక వాడల్లో అధిక సంఖ్యలో కార్మికులు హాజరై ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల మండలం బోడల దిన్నె గ్రామంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి గంట వారి గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం రాంపురం రోడ్డులో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి నరసయ్య గూడెం గ్రామంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న పాత నేరేడుచర్ల గ్రామంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పాలకవీడు మండలం, గుండె బోయిన గూడెంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య చింత బండ ఏరియాలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమత్రాజు వెంకట్ గంగమ్మ గుడి ఆటో యూనియన్ వద్ద బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనువాస్ గౌడ్ ఏఐటియుసి జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టా లను రద్దు చేసి, 4లేబర్ కోడ్లుగా మార్చి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా తయారుచేశారని విమర్శించారు.4 కోడ్ లను వెంటనే విరమించుకొని, సామాన్య కార్మికులకు ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, కాంట్రాక్టు, థర్డ్ పార్టీ, అవుట్సోర్సింగ్ విధానాలకు స్వస్తి పలికి ప్రతి ఒక్కరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి పీఎఫ్,ఈఎస్ఐ,గ్రాట్యూటీ,బోనస్ చట్టాలపై ఉన్న సీలింగ్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ లేబర్ విధానాలను రద్దుచేసి పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని,గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలను తగ్గించి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లకు నెలకు 26 వేల జీతం చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించి బ్యాంకుల విలీనాని ఆపాలని,వెంటనే పెర్మనెంట్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 700 రూపాయలు దినసరికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ముత్యాల భాస్కర్ తిప్పన రాంరెడ్డి కొండ అంజయ్య బండి శ్రీనివాస్ వంగాల రంజిత్ రెడ్డి కటికోల వెంకన్న కళింగం, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాట ఫలం మేడే

**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం..**

**కన్నుల పండువగా ఉత్సవాలు..**

**రెపరెపలాడనున్న ఎర్ర జెండాలు..**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** విశ్వంలో ప్రతిరోజూ ప్రతి పని సక్రమంగా జరుగాలంటే అందుకు కారణం కార్మికుడే. కార్మికుడు తన చెమట చుక్కలను చిందించి రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బారవి అన్నారు.ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం 18,21,23, 37, 42వ డివిజన్ లోమేడే దినోత్సవం ఘనంగా జరిగింది. తొలిత సత్తనపల్లి రామకృష్ణ స్తూపం దగ్గర ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బారవి కలిసి నివారణలు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్ ఏ. ఖయ్యూం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా ఖమ్మం నగర సిపిఎం కమిటీ సభ్యులు ఎస్కే బేగం కూరపాటి శ్రీనివాస్ వన్ టౌన్ కమిటీ సభ్యులు దాసరి నాగేశ్వరరావు జాల చిన్న భాగం ఆజిత రావులపాటి నాగరాజు ధనాలకోట రవికుమార్ సత్తనపల్లి రాము ఎస్.కె సత్తార్ మియా ఫరీదా ఉమ్మినేని రాంబాబు అమ్మడు గుడి సుధాకర్ భాస్కర్ రాజు పెంటి వెంకటేశ్వర్లు 21వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎం డి అఫ్జల్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్నం సత్యనారాయణ నాగరాజు రామారావు మీరా అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

**అర్ధరాత్రి అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, మే 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ సొసైటీ పోస్ట్ ఆఫీస్ రోడ్ లో రూ.25 లక్షల జిహెచ్ఎంసి నిధులతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వేస్తున్న విడిసిసి రోడ్డు పనులను అర్ధరాత్రి కాలనీవాసులతో కలిసి పనుల నాణ్యతను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాలనీవాసుల కోరిక మేరకు వీడిసి, ఒడిసిసి రోడ్డును వేయడం జరిగిందని అన్నారు. లో ప్రెషర్ సమస్యను మీరు నా దృష్టికి తీసుకొచ్చారని, అతి త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పదవిలో ఉన్న పదవిలో లేకున్నా పదవిలో ఉన్న పదవీకాలం పూర్తయిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటారని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, గట్ల శేఖర్, కుక్కల రాము, సాయినాథ్ గౌడ్, సురేందర్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ వీధిలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**కార్మికులను శాలువాతో సత్కరించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురం రెడ్డి**



**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు, కాలనీవాసుల సమక్షంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుడు జవాన్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు కార్మికులచే కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పురందరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము సుమారు 50 మంది కార్మికులకు శాలువలతో సన్మానం చేసి, వారి సమక్షంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంచటం జరుగుతుందని అన్నారు. కార్మికులకు, మా తోటి సోదరి సోదరులుగా భావిస్తూ వారితో ఎల్లప్పుడు కలిసిమెలిసి ఉంటామని, కాలనీలో ఏ చిన్న సమస్య ఎదురైన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రమేష్ నాయక్, విజయ్, అప్పలరాజు, శ్రీనివాస్, మహిళా కార్మికులు అనసూయమ్మ, వెంకటమ్మ, కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, పటేల్, కిషోర్, జలంధర్ రెడ్డి, శ్రీధర్, నరేందర్ రెడ్డి, మూర్తి, టైగర్ పురుషోత్తం తదితరులు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శి రాంచంద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు, కాలనీవాసులకు కమిటీ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ఆరెగూడెంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి**

**జెండా ఎగరవేసిన సిఐటియు హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు గోళ్ళ సైదులు**

**మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం పోరాటం**

**సిఐటియు జిల్లా నాయకులు పగిడి కత్తుల నాగేశ్వరరావు**

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: నెలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు సిఐటియు హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గోళ్ళ సైదులు జండా ఆవిష్కరించాడు అనంతరం సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల పని గంటలు తగ్గించేందుకు అమెరికాలో నీ చికాగో నగరంలో కార్మిక అమరవీరుల పోరాట స్మరణే మేడే. మే డే పోరాట స్ఫూర్తి తోనే దేశంలో పెంచిన పనిగంటల భారాన్ని తగ్గించటానికికార్మికులందరూ ఐక్యతతో ఉద్యమించాలన్నారు . కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు కార్మికుల ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు కనతాల వెంకటేశ్వర్లు సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ సైదులు ఎలిమినేటి రాము బొమ్మగాని వీరాంజనేయులు గోరింట్ల శ్రీను హమాలీ నాయకులు వెంకటేశ్వర్లు మీగడ వీరబాబు శ్రీను మీగడ లింగరాజు గోళ్ళ అచ్చయ్య లోడుగు వెంకన్న రాగం మల్లేష్ గోళ్ళ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ఇంధన హబ్‌గా తీర్చిదిద్దుతున్న మోదీ ప్రభుత్వం

**వేల కోట్ల పెట్టుబడులతో మారుతున్న రాష్ట్ర భవిష్యత్తు.**

**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.**



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్న, ప్రాజెక్టులపై మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ?ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఇంధన రంగంలో భారీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. సుమారు 6,600 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులతో, ఐఓసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ సంస్థల ద్వారా, చేపడుతున్న ఈ మెగా ప్రాజెక్టులు రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపిరి పోయనున్నాయని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా 1,212 కిలోమీటర్ల పరదీప్ - హైదరాబాద్ పైప్‌లైన్‌ను 3,338 కోట్ల రూపాయలతో నిర్మించడం, మల్కాపూర్ నల్గొండ ప్రాంతాలలో భారీ స్టోరేజ్ కేంద్రాలు, ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం వల్ల, స్థానిక యువతకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ నుండి సికింద్రాబాద్ వరకు పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచడం, కృష్ణపట్నం నుండి హైదరాబాద్ వరకు కొత్త లైన్ల నిర్మాణం వంటి చర్యలు, తెలంగాణ ఇంధన భద్రతను పటిష్టం చేస్తాయని, పరిశ్రమలకు నిరంతర సరఫరా అందడం వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత, బలోపేతం అవుతుందని ఆయన వివరించారు. మోదీ సారథ్యంలో డబుల్ ఇంజిన్ వృద్ధికి పునాదులు పడుతున్నాయని, ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ ఇంధన రంగంలో దేశానికే దిక్సూచిగా మారుతుందని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు.



చిట్యాల మండలం వేలిమినేడు శివారులో శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని ఆడమనిషి వెలిమినేడు గ్రామ గల మయూరి హోటల్ దగ్గరలో నేషనల్ హైవే 65 పక్కన చనిపోయి ఉన్నదని సమాచారం రాగా వెంటనే వెళ్లి చూడగా ఎండ వేడిమికి తట్టుకోలేక సన్ స్ట్రోక్ వలన చనిపోయినట్లుగా కనపడుచున్నది. మృతురాలు వయసు సుమారు 45 నుంచి 55 సంవత్సరముల కలిగి ఉండి 5.4 ఎత్తు ఉన్నది. తదుపరి చర్య నిమిత్తం మృతురాలు యొక్క శవాన్ని నల్గొండ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో మార్చురీ గదిలో భద్రపరచడం జరిగినది. మృతురాల వివరములు తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు.ఎస్సై చిట్యాల:8712670187 సీఐ నార్కట్పల్లి:8712670148

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు





## టీఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**పోరాటం చేసి ఎనిమిది గంటల పని హక్కుని సాధించుకున్న రోజునే మేడే**

**మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి**

**టిడిపి నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్**

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** శ్రమ దోపిడీకి గురవుతుంటే, దానికి వ్యతిరేకంగా కార్మిక లోకం కదం తొక్కిన రోజు రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని హక్కును సాధించుకున్న రోజునే మేడే అని తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ అసెంబ్లీ ఇన్చార్జి మండవవెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మేడే సందర్భంగా కోదాడ రోడ్డులో ఏర్పాటు చేసిన టిఎన్టియుసి జండా ను టీఎన్టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆవిష్కరించగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడారు. 1886 మే నెల అమెరికాలోని చికాగో పట్టణంలో కూలీలు పోరుబాట పట్టారని రోజుకు 8 గంటల పనిదినం కావాలని, వెట్టిచాకిరీ నశించాలని కార్మికవర్గం గర్జించి రక్తం చిందించి తమ హక్కుల్ని సాధించుకున్నదని అన్నరు. అమరవీరుల పోరాట ఫలితంగానే ప్రపంచ కార్మికవర్గం కొన్ని హక్కులను సాధించిందని ఆ త్యాగాల స్ఫూర్తితోనే మేడే ఉద్భవించిందన్నారు. ఈ సందర్భంగా మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక లోకానికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, సీనియర్ పార్టీ నాయకులు శీతల రోశపతి ,పట్టణ కార్యదర్శి జక్కుల కిరణ్ యాదవ్ ,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు వెంకట్రాం నాయక్ , జిల్లా నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ ,కంకణాల రామయ్య ,స్వరూప మార్తమ్మ, అంజలి,నాగేశ్వరరావు జావేదు తదితర నాయకులు పాల్గొన్నారు.

## “విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు.. ఫలితాలకు భయపడొద్దు

**ఓటమి అనేది జీవితం ముగింపు కాదు...అది మరో విజయానికి తొలి మెట్టు**

**విద్యార్థులకు బాలానగర్ సీఐ నరసింహారాజు మనోధర్యం”**



**బాలానగర్, మే 01 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూసిన పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. అయితే, ఈ ఫలితాల వేళ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనను దూరం చేసేందుకు, వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు బాలానగర్ సీఐ నర్సింహారాజు వినూత్నంగా స్పందించారు. బాలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫెయిలైన విద్యార్థులతో సీఐ ముఖాముఖి మాట్లాడారు.పరీక్ష కేవలం ఒక ప్రక్రియ మాత్రమే.. “పరీక్షా ఫలితం మీ సామర్థ్యాన్ని ఆ క్షణానికి మాత్రమే అంచనా వేస్తుంది. అది మీ వ్యక్తిత్వాన్నో, భవిష్యత్తునో నిర్ణయించలేదు” అని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.కెరటం నాకు ఆదర్శం.. అది లేచి పడుతున్నందుకు కాదు, పడినా తిరిగి లేస్తున్నందుకు” అంటూ విద్యార్థుల్లో పోరాట పటిమను రగిల్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల బాధ్యతను గుర్తు చేస్తూ సీఐ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. “పిల్లల మార్కులను మీ పరువు ప్రతిష్టలతో ముడిపెట్టకండి. పక్కింటి వారితో, బంధువుల పిల్లలతో పోల్చి వారిపై ఒత్తిడి పెంచవద్దు. పిల్లల ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాల్సిన సమయం ఇదని అన్నారు. ఓటమి అనేది జీవితం ముగింపు కాదు, అది మరో విజయానికి తొలి పాఠం” అని సీఐ పిలుపునిచ్చారు. చదువులో వెనుకబడిన వారు సైతం ఇతర రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన సందర్భాలను ఉదాహరణగా చూపిస్తూ, విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు.

### చౌటపల్లిలో బొడ్రాయి ప్రతిష్ట ధ్వజస్తంభం, నూతన రామాలయ గుడి ప్రతిష్టకు హాజరైన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కూసుమంచి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో శుక్రవారం రామాలయం గుడి ఓపెనింగ్ విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం బొడ్రాయి మరియు ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులు పువ్వాల దుర్గాప్రసాద్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని ఆహ్వానించిన చౌటపల్లి గ్రామ సర్పంచ్ మొక్క రామకృష్ణ గౌడ్ తురక వెంకన్న నూకల మల్లయ్య కొవ్వూరి పెద్ద వెంకటరెడ్డి కందాల రవి మరియు చౌటపల్లి ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లైఫ్‌స్టార్ హాస్పిటల్‌లో అరుదైన మోకాళ్ళ మార్పిడి

## అత్యాధునిక వైద్యంతో రోగికి పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్ రమేష్, శ్రీనివాస్.

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** మాల్ చుట్టు పక్క ప్రాంత ప్రజలకు మెరుగైన, అత్యాధునిక వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా, పనిచేస్తున్న లైఫ్‌స్టార్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని అధిగమించి వార్తల్లో నిలిచింది. సాధారణంగా మోకాళ్ళ మార్పిడి వంటి క్లిష్టతరమైన శస్త్రచికిత్సల కోసం, ఈ ప్రాంత ప్రజలు గతంలో హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండానే, లైఫ్‌స్టార్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రమేష్ నేతృత్వంలోని వైద్య బృందం, క్రిటికల్ కేర్ విభాగం డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, సభవత్ జీవిత అనే మహిళకు అత్యంత సంక్లిష్టమైన, మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సను అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. ఆపరేషన్ జరిగిన మరుసటి రోజే బాధితురాలిని, నడిపించడం ఈ శస్త్రచికిత్స విజయవంతానికి నిదర్శనమని, హాస్పిటల్‌లోని అత్యాధునిక పరికరాలు,





నిపుణులైన వైద్యుల పనితీరు వల్లే ఇది సాధ్యమైందని వైద్య వర్గాలు వెల్లడించాయి. సుదీర్ఘకాలంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న జీవితకు, ఈ చికిత్స ద్వారా కొత్త జీవితం లభించిందని ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా లైఫ్‌స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. మాల్ పరిసర ప్రాంతాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం, సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే, తమ హాస్పిటల్‌లో అన్ని రకాల అధునాతన వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. ఇక్కడి ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. తక్కువ ఖర్చుతో, నాణ్యమైన చికిత్స అందించి రోగిని క్షేమంగా ఇంటికి పంపిస్తున్నందుకు, సభవత్ జీవిత కుటుంబ సభ్యులు ఆనందంతో హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాల్‌లోని లైఫ్‌స్టార్ హాస్పిటల్ ఇప్పుడు రోగుల పాలిట నమ్మకానికి చిరునామాగా మారుతూ, అత్యుత్తమ వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందుతోంది..

# మేడే స్ఫూర్తిగా లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం

## మేడే సందర్భంగా ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతల పిలుపు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కార్మిక వర్గం తమ త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు సౌకర్యాలను కార్మిక చట్టాల మార్పు పేరుతో లేబర్ కోడ్ లుగా రూపొందించి వాటిని కార్మికుల పట్ల ఉరితాళ్లు గా మార్చిన కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక,పెట్టుబడిదారీ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఖమ్మం లోని సి హెచ్ వి రామయ్య స్మారక భవనం వద్ద గడ్డం వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటైన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మేడే జెండాను ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకున్న సమ్మె విజయం పాక్షిక విజయమేనని ఇంకా 29 అంశాలు పరిష్కారం కావాల్సి ఉన్నాయని విలీనం అంశం కమిటీ పరిశీలనలోనే ఉందని అందుకని ఐక్యంగా సాధించిన విజయం పాక్షిక విజయమేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చికాగో అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు ఐక్య పోరాటాలు వర్ధిల్లాలి అని,ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మికుల పట్ల ఉరితాళ్లుగా మారనున్న లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి అని



ఎర్రజెండా వర్ధిల్లాలి అని కార్మికులు నినదించారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సాధించుకున్న సమస్యలు అమలు అయ్యేంతవరకు ఐక్యంగా ఉండాలని సూచించారు. రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు మాట్లాడుతూ ఆర్టీసీలో ఐక్య పోరాటాలకు చిరునామాగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ నిలిచిందని ఎస్ డబ్ల్యూ ఎఫ్ లేకుండా ఆర్టీసీలో ఏ ఒక్క ఐక్య పోరాటం జరగలేదని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు విఘాతం కలిగించే వారి పట్ల కార్మికవర్గం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లేబర్ కోడ్ ల మూలంగా పారిశ్రామిక సంబంధాల చట్టం వేతనాల చట్టం సామాజిక భద్రతా చట్టం ఉద్యోగ భద్రతా చట్టం అంశాలు ప్రమాదంలో పడ్డాయని అందువల్ల లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ సాధించుకున్న డిమాండ్లను అమలు అయ్యేంతవరకూ జాగ్రత్త వహించాలని సూచించారు. ఖమ్మం డిపో కార్యనిర్వాక అధ్యక్షులు గుర్రం రామారావు ప్రసంగిస్తూ కార్మికులకు పోరాడే తత్వాన్ని, సామాజిక చైతన్యాన్ని అందిస్తున్న ఎర్రజెండా పట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించారు. ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో బుగ్గవీటి లింగమూర్తి సరిత లలిత వి.రమేష్ ఆకుతోట శ్రీనివాసరావు బంగారు గురు బ్రహ్మాచారి ఎన్.భాస్కర్ చుట్టకుదుళ్ల రఘు సూదగాని రాములు మొహమ్మద్ గౌస్ పాషా ఇంటూరి సత్యనారాయణ ఎన్. శ్రీనివాస్ ఐతంరాజు నాగేశ్వరరావు జి.సత్యనారాయణ కందికొండ నాగేశ్వరరావు రాజనాల నాగమల్లేశ్వరరావు షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంతో కీలకం

**శ్రమజీవుల కష్టానికి గౌరవం తెలిపే పవిత్రమైన రోజే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం**

**జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :** శ్రమజీవుల కష్టానికి గౌరవం తెలిపే పవిత్ర దినమైన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా శుక్రవారం మోతీనగర్ లోని ఎస్బిఐ బిల్డింగ్ ఎదురుగా “ఈ- సేవ” కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జిహెచ్ఎంసి కార్మికులను సత్కరించారు. వారి సేవలను గుర్తిస్తూ చీరలు, పండ్లు పంపిణీ చేసి కార్మికుల పట్ల తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ప్రత్యేక అతిథులుగా డ్రైవ్ వ్యవస్థాపక ప్రధాన కార్య నిర్వాహకులు పర్చూరు వెంకటరావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ వెంకట దాసు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ,“దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంతో కీలకం. శ్రమజీవుల కష్టానికి గౌరవం ఇవ్వడం మన ప్రతి ఒక్కరి బాధ్యత. మేడే అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, కార్మికుల హక్కులు, గౌరవం, సమానత్వం కోసం పోరాటానికి గుర్తుఅని అన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కలిగినీడి ప్రసాద్,



పోలెబోయిన శ్రీనివాస్, సుబ్బారావు, పడాల ప్రసాద్, శేషు కుమారి, సాయి ప్రియ, సాయి వాసవి, మండల కాళేశ్వరరావు, ఎనుముల రాంబాబు, చలమశెట్టి విశ్వేశ్వరరావు, పి.సైదులు, పి.కృష్ణ చౌదరి, కే సుదర్శన్ రెడ్డి, రావుల సీనయ్య చారి, కే రమణ చారి, పి. మోహన్ ముదిరాజ్, కే. మల్లేష్ గౌడ్, పాల్గొన్నారు.


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.